జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?


మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 83 | హైదరాబాద్, జూన్ 08 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నేడు చెరువుల పండుగ..

## బతుకమ్మ, బోనాలతో సంబురాలు



హైదరాబాద్, : సప్తవసంతాల్లో ఒకటిగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలబిందువుగా కాకతీయులు నిర్మించిన చెరువుల పునరుద్ధరణతో సస్యశ్యామలమైన తెలంగాణ చెరువుల పండుగకు సిద్ధమైంది. రాష్టంలోని 12వేల 769 గ్రామపంచాయితీల్లో చెరువుల పండుగను నేడు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. చెరువుల దగ్గరలోని గ్రామదేవతల ఆలయాలదగ్గర బోనాలు, బతుకమ్మల పండుగ సంబరాలు చేసేందుకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ ప్రకటించి మంత్రి హరీష్ రావుకు బాధ్యతలు అప్పగించారు. రూ.5వేల 350 కోట్లతో వేలాది చెరువుల పునరుద్ధరణ జరిగింది.చెరువుల పునరజ్జీవనంతో 25లక్షల 92వేల 437 ఎకరాలు సాగులోకి రావడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.అలాగే రూ.3,825 కోట్లతో 12వేల చెక్ డ్యామ్‌ల నిర్మాణాలను ప్రభుత్వం చేట్టింది. వీటిలో 650 చెక్ డ్యాంల నిర్మాణం పూర్తిఅయ్యాయి. అడుగంటి పోయిన భూగర్భ జలాలు మిషన్ కాకతీయ, చెక్ డ్యాల నిర్మాణంతో భూగర్భంలో 680 టీఎంసీల నీరు వృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం సాగునీటి పారుదల శాఖ చెరువుల పండుగకు సిద్ధం చేసింది.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లామంత్రులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొననున్నారు. స్థానిక చెరువులు ఏమేరకు సాగునీరు అందిసున్నాయి, కులవృత్తులకు ఏమేరకు ప్రోత్సాహం లభిస్తుందనే ప్రగతి నివేదికలను అధికారులు ప్రజలముందుంచనున్నారు. రాష్ట్రంలో నిర్వహించనున్న చెరువుల పండుగ దేశానికి ఆదర్శంగా నిలవనుందని నీటి పారుదల అధికారులు చెప్పారు. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు.



## నిమ్స్ కొత్త డైరెక్టర్‌గా డాక్టర్ బీరప్ప

హైదరాబాద్ :నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు కొత్త డైరెక్టర్‌గా డాక్టర్ బీరప్పను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. పోటీలో చాలా మంది వైద్యులు ఉన్నప్పటికీ.. డాక్టర్ బీరప్ప వైపే ప్రభుత్వం మొగ్గు చూపింది. డాక్టర్ బీరప్ప ప్రస్తుతం ఇన్ ఛార్జ్ డైరెక్టర్‌గా కొనసాగుతుండగా.. పూర్తిస్థాయి డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.

(మిగతా 2లో..)

## తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణి అని రుజువు చేసిన మహానేత కేసీఆర్ : కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణ అని రుజువు చేసిన మహానాయకుడు కేసీఆర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగులో నిర్వహించిన వాటర్ డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేళ్లు నిండిన సందర్భంలో దశాబ్ది సంబురాల్లో భాగంగా సాగునీటి దినోత్సవం జరుపుకుంటున్నాం. ఒకనాడు మహాకవి దాశరథి ఆ నాడు స్వాతంత్యోద్రమ సమయంలో జైలులో పెట్టిన సందర్భంలో బొగ్గుతో నా తెలంగాణ కోటి రతనాల వీణ అని జైలు గోడలపై రాశారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణకు న్యాయం జరగాలంటే స్వరాష్ట్రం ఏర్పడాలని 14 సంవత్సరాల పాటు పోరాటం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్‌లాంటి మేధావుల సహకారం, సారథ్యంలో తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసి ఎత్తిజెండా దించకుండా పోరాటం చేసి.. ఆ నాడు దాశరథి అన్న నా తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదు.. కోటిన్నర ఎకరాల మాగాణ అని రుజువు చేసిన మహానాయకుడు కేసీఆర్' అన్నారు.

(మిగతా 2లో..)

# లక్నో సివిల్ కోర్టు ఆవరణలో గ్యాంగ్‌స్టర్ హత్య..

## లాయర్ దుస్తుల్లో దుండగులు కాల్పులు



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని లక్నో సివిల్ కోర్టు ఆవరణలో పట్టపగలే దారుణం చోటుచేసుకుంది. గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మహేశ్వరి జీవా దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కాల్పుల్లో ఒక పోలీసు, మరో మైనర్ బాలిక గాయపడ్డారు. లాయర్ దుస్తుల్లో వచ్చిన షూటర్లు ఈ కాల్పులు జరిపినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.జీవాను ఓ క్రిమినల్ కేసులో కోర్టులో హాజరు పరచేందుకు తీసుకువచ్చిన సమయంలో జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. కాల్పులు జరిపిన వెంటనే దుండగులు పరారయ్యారు. దీంతో కోర్టు ఆవరణలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. గాయపడిన కానిస్టేబుల్, బాలికను సివిల్ ఆసుపత్రికి తరలించారు. కాగా, వివాదాస్పద నేత ముక్తార్ అన్సారీకి గ్యాంగ్‌స్టార్ జీవా సన్నిహితుడని తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బ్రహ్మ దత్ ద్వివేది హత్య కేసులో జీవా నిందితుడు. 1997 ఫిబ్రవరిలో ఫరూఖాబాద్ జిల్లాలో ద్వివేది హత్యకు గురయ్యాడు. 2021లో జీవా భార్య పాయల్ తన భర్త ప్రాణాలకు ముప్పు ఉందంటూ భారత ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. పాయల్ 2017లో ఆర్ఎల్‌డీ టికెట్‌పై అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

**లాయర్ల ఆందోళన, నిలదీసిన అఖిలేష్..**

కాగా, లక్నో సివిల్ కోర్టు ఆవరణలోనే కాల్పుల ఘటన చోటుచేసుకోవడంతో న్యాయవాదులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనను సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ఖండించారు. యూపీలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించాయని అన్నారు. ఇదెలాంటి ప్రజాస్వామ్యమని నిలదీశారు. ఎవరిని ఎవరు చంపారనేది దాని కన్నా భద్రత అధికంగా ఉంటే చోటే హత్యలు జరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని అన్నారు.

# అందరి దృష్టి ఖమ్మం ఖిల్లాపైనే..

## త్వరలో రానున్న బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు..

## తగ్గేదేలే అంటున్న గులాబీ దండు

ఖమ్మం: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ రాజకీయం వేడెక్కడమే కాదు వ్యూహాత్మకమూ అవుతోంది. త్రిముఖ పోరు ఖాయమన్న అభిప్రాయం మొన్నటి వరకు వున్నా ఇపుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ముఖాముఖి పోరు వుండబోతుందా అన్నంతగా పరిస్థితి మారిపోయింది. కర్నాటక ఫలితాలతో ఆవహించిన నిరాశ, నిస్పృహలతో కమల నాథులు గత మూడు వారాలుగా స్తబ్ధగా మారిపోయారు. బీజేపీ యాక్టివిటీస్ కూడా బాగా తగ్గాయి.




దాదాపు ప్రతి రోజు మీడియా ముందుకొచ్చే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్.. ఇపుడు ఆఫ్ ది రికార్డు మాటలకు పరిమితమయ్యారు. అయితే, ఈ స్తబ్ధ పరిస్థితిని ఛేదించేందుకు తాజాగా చర్యలు ప్రారంభమయ్యాయి. పార్టీ శ్రేణుల్లో మళ్ళీ ఉత్సాహాన్ని నింపేందుకు అగ్రనాయకత్వం తెలంగాణకు తరలి రానున్నట్లు తాజాగా తెలుస్తోంది. జూన్ 15 నుంచి 30 మధ్య పదిహేను రోజుల వ్యవధిలో బీజేపీ అగ్రనేతలు నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించబోతున్నారు. వీరి పర్యటన తెలంగాణలో బీజేపీని తిరిగి బరిలోకి తెచ్చే అవకాశాలున్నాయి. అయితే ప్రస్తుతానికి మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదే దూకుడు అనిపించేలా పరిస్థితి కనిపిస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడ రేవంత్ రెడ్డి .. అగ్ర నేత రాహుల్ గాంధీతో కలిసి అమెరికా పర్యటనలో వున్నారు. అయితేనేం ఇక్కడ తెరమీద సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వంటి వారు.. తెర వెనుక రాహుల్ రహస్య బృందం పరిస్థితిని చక్కబెడుతున్నారు. పాదయాత్ర నిర్వహిస్తున్న మల్లు.. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతున్నారు. అక్రమాల పుట్ట అయిన ధరణిని తాము అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని ఆయన ప్రకటించారు. దాంతో ధరణి విషయంలో ఏకంగా సీఎం కేసీఆర్ మాట్లాడాల్సి వచ్చింది. ఇక తెరవెనుక పావులు కదుపుతున్న రాహుల్ గాంధీ రహస్య బృందం పార్టీలోకి ఎవరెవరిని చేర్చుకోవాలనే అంశంపై దృష్టి సారించారు.

(మిగతా 2లో..)

## బండి పానీపూరీది.. అమ్మేది గంజాయి..



హైదరాబాద్: పానీపూరీ బండి మాటున గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకృష్ణ రావు తెలిపిన వివరాల ప్రకారం.. అబిడ్స్ వాసి ముస్తాపూర్ ప్రశాంత్.. తాజ్‌మహల్ హోటల్ క్రాస్ రోడ్, భారతీ విద్యా భవన్ రోడ్ ప్రాంతాల్లో పానీపూరి బండ్లను నడుపుతున్నాడు. వీటితో వచ్చే ఆదాయం సరిపోవట్లేదని భావించి ఈ బండ్ల దగ్గరే గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్మాలని నిర్ణయించుకున్నాడు. ధూల్‌పేటకు చెందిన గౌతమ్ అనే వ్యక్తి నుంచి రూ.25 వేలకు గంజాయి కొనుక్కుని రూ.45 వేలకు అమ్మాలని నిర్ణయించుకున్నాడు. ప్లాన్‌ప్రకారం రామకృష్ణ థియేటర్ గేట్‌దగ్గర జూన్ 7 న గంజాయి అమ్మేందుకు యత్నించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని 2.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మాస్టర్ కీ TV

Jai B Bhoomi News Channel Limited

CIN NO: U74999TG2018PLC128263

మాస్టర్ కి టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని ఈ క్రింది విభాగాల నుంచి తీసుకొనబడును

1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్దిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని తీసుకొనబడును.
7. మహిళలు & N.G.O ల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
8. యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
9. కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.

ఇంకా మీకు తెలిసిన విభాగాలను తెలియపరచగలరు

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs

చైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానల్

(జై బి భూమి న్యూస్ ఛానల్ లిమిటెడ్)

# ఖమ్మం ఖిల్లాపై అందరి దృష్టి..

(మొదటి పేజీ తరువాయి)

**ఆ ఇద్దరి విషయంలో కాంగ్రెస్ సక్సెస్**

చాలా కాలంగా ఇద్దరు తెలంగాణ నేతలు ఏ పార్టీలో చేరతారా అన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ ఎంపి, కోట్లకు పడగలెత్తిన కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారన్న విషయం తాజాగా ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. వీరిద్దరిని చేర్చుకునేందుకు అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ యథాశక్తి ప్రయత్నించినప్పటికీ చివరికి రాహుల్ రహస్య బృందంతో జరిపిన సమాలోచనలే ఫలితమిచ్చినట్లు బోధపడుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ ఇద్దరు నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడం ఖరారైంది. జూన్ 15 తర్వాత ఎప్పుడైనా వీరిద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఖమ్మం పాలిటిక్స్ ఆసక్తికరమైన మలుపు తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. నిజానికి అన్ని ప్రధాన పార్టీలు ఉమ్మడి ఖమ్మం జిల్లాపై దృష్టి సారించాయి. కేసీఆర్ పార్టీ గత రెండు ఎన్నికల్లో ఇక్కడ సానుకూల ఫలితాలు పొందలేకపోయినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పావులు కదిపి గెలిచిన ఎమ్మెల్యేలను పార్టీలోకి రప్పించుకుంది. ఉమ్మడి ఖమ్మం పరిధిలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు పట్టున్నట్లు గత ఎన్నికల ఫలితాలు చాటాయి. కానీ ఈ రెండు పార్టీల తరపున గెలిచిన వారు గులాబీ దండులో చేరిపోయారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని 10 సీట్లపై కన్నేసింది. గతంలో ఇక్కడ పాదయాత్ర చేసిన రేవంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది సీట్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి.. రాష్ట్రవ్యాప్తంగా వంద సీట్లు దాటేసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆయన చేసిన ప్రకటన సాక్షాత్కారం కావాలంటే ప్రస్తుత నాయకత్వ బలిమికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలవడం అనివార్యమని కాంగ్రెస్ నాయకత్వం గుర్తించింది. దానికి అనుగుణంగా పావులు కదిపింది. వీరి ప్రయత్నాలకు కర్నాటక ఫలితాలు కూడా తోడవడంతో పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. వీరు అనుకుంటున్నట్లుగా తెలంగాణలో కాంగ్రెస్ విజృంభణ వుంటుందా అంటే ఇప్పుడే ఏమీ చెప్పలేని పరిస్థితి.

**పొంగులేటి పంతం నెరవేరేనా?**

ఖమ్మం జిల్లాపై ప్రధాన పార్టీలు ఫోకస్ చేశాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున ఒక్కరిని కూడా అసెంబ్లీ మెట్లెక్కనీయబోనని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రకటన జిల్లాల్లో కలకలం రేపింది. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీటుగా స్పందించారు. పొంగులేటి తన వాపును చూసి బలుపు అనుకుంటున్నారంటూ పువ్వాడ సెటైర్లు వేశారు. పొంగులేటి ఎక్కడ్నించి పోటీ చేసినా ఓడిస్తామని పువ్వాడ సవాల్ చేశారు. వీరి సవాళ్ళు ఎలా వున్నప్పటికీ.. పువ్వాడ మాటల్లో ఒకటి స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణాలో అన్ని చోట్ల రెండు ఎన్నికల్లో సానుకూల ఫలితాలు రాబట్టుకున్నా ఖమ్మం జిల్లాలో మాత్రం ప్రత్యక్ష ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పెద్దగా ఏమీ సాధించలేదు. ఎన్నికల తర్వాత గెలిచిన వారిని లాక్కోవడంలో మాత్రం గులాబీ పార్టీ సక్సెస్సయ్యింది. అయితే ఈసారి దాన్ని తిరగరాయాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఆ బాధ్యతలను ప్రస్తుతానికి మంత్రి పువ్వాడ చూస్తున్నా.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు, మంత్రి కేటీ రామారావు ఖమ్మం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఆ మధ్య ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి వెళ్ళిన కేటీ రామారావు.. చాన్నాళ్ళుగా యాక్టివ్‌గా లేని రాజకీయ దురంధరుడు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును ఆ భేటీలో యాక్టివ్‌గా కనిపించేలా జాగ్రత్తపడ్డారు. అయితే, తుమ్మలకు పాలేరు సీటిచ్చే విషయంలో బీఆర్ఎస్ అధినాయకత్వానికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయి. ఈ సీటులో గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన కందాల ఉపేందర్ రెడ్డి ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో తనకే టిక్కెట్ అని పదేపదే చెప్పుకుంటున్నారు. ఈక్రమంలో తుమ్మలను ఎలా బుజ్జగిస్తారనేది ఆసక్తి రేపుతోంది. ఏది ఏమైతేనేం బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లాపై పట్టు సాధించడం వచ్చే ఎన్నికల్లో కీలకం కాబోతోంది. 2004 కంటే ముందు జిల్లాల్లో బలంగా వున్న వామపక్షాలు ఆ తర్వాత తమ ప్రభను కోల్పోయి చతికిలా పడ్డాయి. ఏదో ఒక పార్టీతో జతకడితేగానీ ఒకటో అరో సీటును గెలుచుకునే హీన స్థితికి చేరాయి. ఈక్రమంలో మునుగోడు ఉప ఎన్నిక తర్వాత బీఆర్ఎస్ పార్టీ సాన్నిహిత్యాన్నే కోరుకుంటున్నాయి. ఇదే జరిగితే ఖమ్మం జిల్లాలో చెరో సీటును అడిగే పరిస్థితి వుంది. ఖమ్మం హెడ్ క్వార్టర్‌ని సీపీఐ అడిగే అవకాశం వున్నా.. అక్కడ మంత్రి పువ్వాడ పాగా వేశారు. గతంలో కమ్యూనిస్టుల నేపథ్యమే వున్న పువ్వాడ.. ఖమ్మం ఖిల్లాను వదులుకోవడానికి ఎంతమాత్రం సిద్ధంగా లేరు. ఇక సీపీఎం భద్రాచలం సీటును ఆశిస్తోంది. ఈ రెండు సీట్ల విషయంలో బీఆర్ఎస్ పార్టీ వామపక్షాలతో ఎలా డీల్ చేస్తుందన్నది ఆసక్తి రేపుతోంది.

## కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లారు: జాతీయ ఓబీసీ అధ్యక్షులు లక్ష్మణ్



మేడిపల్లి, జూన్7 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై వుందని బీజేపీ జాతీయ ఓబీసి అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి 9 స0??లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర పార్టీ ఆధ్వర్యంలో జన-సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్లోని కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్స్ లో ఉప్పల్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ దేవసాని బాలచందర్ అధ్యక్షునలో బీజేపీ పార్టీ సంయుక్త మోర్చాల సమ్మేళన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ ఓబీసీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేసిన కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ఉచితంగా ఐదు లక్షల వరకు వైద్యం అందిస్తున్న హెల్త్ స్కీమ్ పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పేద వర్గాలు చేసుకునే ఉపాధి మార్గాలకు చేయూతనందించేందుకు ఇచ్చిన ముద్రా రుణాల గురించి వివరించాలన్నారు. దేశంలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చుతున్న ఏకైక ప్రభుత్వమని చెప్పారు. కేంద్రం ఇచ్చే నిధులను పక్కదారి మళ్లించి, పేదలకు ఇండ్లు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా దేశంలో ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు నిర్మాణం చేసిన ఘనత బీజ్జేపీ దే అన్నారు. కరోనా సమయంలో దేశంలోని ఎనభై కోట్ల ప్రజలకు ఉచితంగా రేషన్ అందించడం జరిగింది. ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించడం జరిగింది. ఇలా విపత్కర పరిస్థితులలో ప్రజలకు అండగా నిలిచిన కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రపంచమే అబ్బురపడుతోందన్నారు. ప్రపంచ దేశాలన్నింటిలో సమర్థవంతమైన నాయకత్వం కలిగిన నాయకుడుగా మోడీ చూస్తున్నారన్నారు. దేశంలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, జాతీయ రహదారులను విస్తృతంగా అభివృద్ధి చేశారని చెప్పారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ కుటుంబ పాలన, అవినీతి ప్రభుత్వాన్ని పారద్రోలాలని అన్నారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చేతన హరీష్,బండారు శ్రీవాణీ వెంకట్రావు, నాయకులు రవి నాయక్ ,గీతా రాణి, శిల్పా రెడ్డి,మహంకాళి లక్ష్మణ్,రావుల బాలకృష్ణ, అంబటి వెంకటాచలం, పోతగాని గోపాల గౌడ్, అనిత రెడ్డి ,చల్ల ప్రభాకర్ ,రేవల్లి రాజు ,తెలంగాణ సంపత్, ఏసురి యాదగిరి, తాళ్ల లింగం, ఫణిందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ కొత్త డైరెక్టర్‌గా డాక్టర్ బీరప్ప

(మొదటి పేజీ తరువాయి)

ఇక ప్రస్తుత డైరెక్టర్ మనోహర్ అనారోగ్యం కారణంగా ఆ హోదాలో కొనసాగలేనని చెప్పడంతో కొత్త డైరెక్టర్ నియామకం అనివార్యంగా మారింది. మనోహర్ నిమ్స్ డైరెక్టర్ గా 2015 ఆగస్టులో బాధ్యతలు స్వీకరించి ఇటీవలే పదవి విరమణ చేశారు. నిమ్స్‌కు తొలిసారిగా 1985లో అప్పటి ప్రభుత్వం డైరెక్టర్‌ను నియమించింది. తొలి డైరెక్టర్‌గా ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావు (1985-1990) నియమితులు కాగా.. ఆ తర్వాత 1997-2004 మధ్య కూడా రెండుసార్లు ఆయనే డైరెక్టర్‌గా కొనసాగారు. ఆ తర్వాత డా.ప్రసాదరావు (2004-2010) ఐదేళ్లకు పైబడి డైరెక్టర్‌గా ఉన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటుగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నిమ్స్‌లో వైద్యం కోసం జనాలు వస్తుంటారు.

## వికారాబాద్‌లో వర్ష బీభత్సం : కూలిన చెట్లు




హైదరాబాద్ :వికారాబాద్ జిల్లా పరిగిలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అరగంట పాటు పడ్డ వర్షానికి పరిగి పట్టణంలోని పలు కాలనీల్లో చెట్లు విరిగిపడ్డాయి. ఫ్లెక్సీలు చిరిగి రోడ్లపై పడ్డాయి. ఎంపిడిఓ కార్యాలయం ముందు భాగంలో ఉన్న చెట్టుతో పాటు పోలీసు స్టేషన్లో ఉన్న టేకు చెట్టు విరిగిపడింది.వాస్తు విహార్ కాలనీలో ఇళ్ళ మధ్యలో ఉన్న ఓ పెద్ద చెట్ట విరిగిపడింది. ఎమ్మార్వో కార్యాలయం ముందు వేప చెట్టు విరిగి విద్యుత్ తీగల పై పడండంతో పరిగి పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. శ్రీనివాస కాలనిలో ఓ ఇంటి ఎలివేషన్ కోసం వేసిన పెద్ద గాజు ఫలక ఈదురు గాలికి లేచి రిజిస్ట్రేషన్ ఆఫీసు ముందు పడింది. మనుషులెవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. పరిగి బీసీ కాలనీలో భారీగా చేరిన వరద నీరు చేరింది. రోడ్లపైకి భారీగా వరద నీరు చేరింది. దీంతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఈదురుగాలులు 40 నుండి 50 గంటల వేగంతో వీచాయని స్థానికులు చెబుతున్నారు.

## తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణి అని రుజువు చేసిన మహానేత కేసీఆర్ : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)


**ఎర్రటెండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతయని కలలో అనుకున్నామా..?**

'ముఖ్యమంత్రి సారథ్యంలో ఇవాళ సాగునీటి దినోత్సవ సంబురాలు జరుపుకుంటున్నాం. ఇక్కడికి హెలికాప్టర్‌లో వచ్చిన సమయంలో అంతా చూసుకుంటు వచ్చాం. ఎంతటి అద్భుతమైన దృశ్యం మన కండ్ల ముందటే కనిపిస్తున్నది. ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండల్లా నిండుగా కనిపిస్తున్నయ్. మాడుపలిగేలా ఉన్న ఎర్రటి ఎండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతయని కలలో కూడా అనుకున్నమా ఆలోచించాలి. ఒకప్పుడు ఎండకాలం వచ్చిందంటే సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు ఊళ్లకు వెళ్లాలంటే భయపడేవారు. ఊరికి వెళ్తే బిందెలు అడ్డం పెడతారో.. ఎక్కడ బోరింగ్ అడుగుతరో.. మోటరు అడుగుతరో.. అటు పైసలు లేక.. ప్రభుత్వం పట్టించుకోక అదోగతిపాలై ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో, సమైక్య రాష్ట్ర పాలనలో ఎంతో గోస ఉండేదే అందరూ గుర్తు చేసుకోవాలి. ఆ బాధ, ఆ గోస నేడు ఉన్నదా? ఒకసారి గుండెలమీద చేయివేసుకొని చెప్పాలి' అన్నారు.

**ఎలక్షన్లు రాంగనే కాంగ్రెస్, బీజేపోళ్ల వస్తున్నరు..**

'67 సంవత్సరాలపాటు తెలంగాణ రాక ముందు మనం అధికారం ఇచ్చింది కాంగ్రెస్‌కు కాదా? దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీ కాదా? మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తాగునీరు ఇవ్వక సావగొట్టింది కాంగ్రెస్ కాదా? సాగునీరు ఇవ్వకుండా సతాయించింది కాంగ్రెస్ కాదా? ఇవాళ మళ్లీ వాళ్లే ముందటపడి అడ్డంపొడువు మాట్లాడితే నమ్ముదామా? లేదంటే మన గొంతు తడిపిన కేసీఆర్‌తో గళం కలిపి, భుజం తట్టి కేసీఆర్ మీరుకు ముందుకు నడవండి.. మీరు బాగుంటేనే పేదవారు బాగుంటారు.. రైతులు బాగుంటరు, వ్యవసాయం బాగుంటది అని చెప్పి వెన్నుతట్టి ప్రోత్సహిద్దామా? ఆలోచించాలి. సంక్రాంతి గంగిరెద్దులోళ్లు బయలుదేరి వచ్చినట్లు ఎలక్షన్లు రాంగనే బయలుదేరి వచ్చినట్లు కాంగ్రెస్, బీజేపోళ్లు వస్తున్నరు. నోటికి వచ్చినట్లు అడ్డంపొడువు మాట్లాడుతరు. మాటలు ఎన్నైనా చెప్పొచ్చు. పక్కకే ఉన్నది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నేను సూటిగా తెలంగాణ రైతులను అడుగుతున్నా.. ఆలోచించాలి' అని కోరారు.

## 16 వేల గుండె ఆపరేషన్లు చేసిన డాక్టర్.. గుండెపోటుతో మృతి



అతని పేరు డాక్టర్ గౌరవ్ గాంధీ. రాష్ట్రం గుజరాత్. నివాసం జామ్ నగర్. 41 ఏళ్ల గౌరవ్ గాంధీ ప్రముఖ కార్డియాలజిస్ట్ గా పేరు పొందారు. ఇప్పటి వరకు 16 వేల గుండె ఆపరేషన్లు చేశారు. జామ్ నగర్ మొత్తం తెలుసు డాక్టర్ గౌరవ్ అంటే. హస్తవాసి బాగుంటుందని.. వెయిట్ చేసి మరీ గౌరవ్ తోనే ఆపరేషన్లు చేయించుకునే వారు పేషెంట్లు.. అలాంటి డాక్టర్ గౌరవ్.. కార్డియాక్ అరెస్ట్.. తీవ్ర గుండెపోటుతో చనిపోవటం షాక్ కు గురి చేసింది. జూన్ 6వ తేదీ రాత్రి వరకు ఆస్పత్రిలో పేషెంట్లను చూసి.. జామ్ నగర్ ప్యాలెస్ రోడ్డులోని తన ఇంటికి వచ్చారు. రోజు మాదిరిగానే డిన్నర్ చేసి రాత్రి 11 గంటల సమయంలో నిద్ర పోయారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు లేచి వాకింగ్ కు వెళ్లే డాక్టర్ గౌరవ్.. 2023 జూన్ 7వ తేదీ బుధవారం ఉదయం నిద్ర లేవలేదు. బయట వర్షం పడుతుండటంతో.. నిద్ర లేవలేదని భావించిన కుటుంబ సభ్యులు.. అతన్ని డిస్టబ్ చేయలేదు. 7 గంటల తర్వాత కూడా నిద్ర లేవకపోవటంతో.. ఇంట్లోని కుటుంబ సభ్యులు నిద్ర లేపారు. ఉలుకూ పలుకూ లేకపోవటంతో.. భయమేసి వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే చనిపోయినట్లు తెలిపారు డాక్టర్లు. 41 ఏళ్ల డాక్టర్ గౌరవ్.. నిద్రలోనే తీవ్ర గుండెపోటు.. కార్డియాక్ అరెస్ట్ తో చనిపోయినట్లు చెబుతున్నారు డాక్టర్లు. కుటుంబ సభ్యులు మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. రాత్రి పడుకునే ముందు అందరితో మాట్లాడాడని.. ఎలాంటి అనారోగ్యం అని చెప్పలేదని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతం అవుతున్నారు. 41 ఏళ్ల వయస్సుకే 16 వేల గుండె ఆపరేషన్లను విజయవంతంగా చేసిన డాక్టర్ గౌవర్ ఇక లేరన్న విషయం తెలిసి జామ్ నగర్ లోని డాక్టర్లతోపాటు.. ప్రజలు షాక్ అయ్యారు. దేశంలోనే అతి చిన్న వయస్సులోనే ప్రముఖ కార్డియాలజిస్ట్ గా పేరు పొందిన గౌరవ్.. అదే గుండెపోటుతో చనిపోవటం డాక్టర్ల ప్రపంచాన్ని షాక్ కు గురి చేసింది. ఇలాంటి ప్రముఖ కార్డియాలజిస్టులే గుండెపోటుతో చనిపోతుంటే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటీ అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది.

## సమ్మె విరమించి దుకాణాలు తెరిచిన రేషన్ డీలర్లు..



హైదరాబాద్: దీర్ఘ కాలిక డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం పౌరసరఫరల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో మంగళవారం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. మంత్రి ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్లు సమ్మె విరమించి దుకాణాలు తెరిచారు. మంగళవారం సాయంత్రం నుంచే రాష్ట్రవ్యాప్తంగా రేషన్ పంపిణీ చేయడం ప్రారంభించారు. రేషన్ డీలర్లు.. కమీషన్ పెంపు, గౌరవ వేతనం అమలు వంటి 22 డిమాండ్ల కోసం గత కొన్ని రోజులుగా నిరసనలు చేస్తున్నారు. సోమవారం నుంచి రాష్ట్రంలోని 17,284 రేషన్ దుకాణాలను మూసివేసి సమ్మె బాట పట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి గంగుల కమలాకర్‌తో రేషన్ డీలర్ల జేఏసీ నాయకులు మంగళవారం చర్చలు జరిపారు.సాయంత్రం 6 గంటల తరువాత సమావేశం ముగియగా, చర్చలు సఫలమైనట్లు డీలర్లు ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు డీలర్ల డిమాండ్ల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన నేపథ్యంలో మంత్రి సూచనల మేరకు సమ్మె విరమిస్తున్నట్లు మంత్రి కమలాకర్ సమక్షంలోనే ప్రకటించారు. జూలై లోపు తమ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్న నమ్మకం ఉందని, గౌరవ వేతనం, ఇన్సూరెన్స్ అంశాలు సీఎం కేసీఆర్ పరిధిలో ఉన్నందున సమ్మెను విరమించి, రేషన్ దుకాణాలు తెరుస్తున్నట్లు పేర్కొన్నారు.

## దేశంలో బీజేపీ వ్యతిరేక గాలి... శరద్ పవార్ సంచలన వ్యాఖ్య

ఔరంగాబాద్: దేశంలో ప్రస్తుతం బీజేపీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. ఇటీవల కర్ణాటక ఫలితాలను పరిగణనలోకి తీసుకుని దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల ఆలోచనా ధోరణి ఇదే తరహాలో కొనసాగితే రాబోయే ఎన్నికల్లో మార్పులు చోటుచేసుకుంటాయని ఔరంగాబాద్‌లో బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు.లోక్‌సభ ఎన్నికలు 2024లో జరగాల్సి ఉండగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సైతం వచ్చే ఏడాది ద్వితీయార్థంలో జరగాల్సి ఉన్నాయి. లోక్‌సభ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగే అవకాశాలపై పవార్‌ను మీడియా ప్రశ్నించగా, తమ పార్టీతో పాటు మిత్రపక్షంలోని చాలా మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారని, అయితే తాను మాత్రం అలా జరుగుతుందని అనుకోవడం లేదని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను, లోక్‌సభ ఎన్నికలతో కలిపి గందరగోళం సృష్టించాలని కేంద్రం అనుకోకపోవచ్చని అన్నారు. లోక్‌సభ ఎన్నికలపైనే వాళ్లు (బీజేపీ) దృష్టిసారించే అవకాశాలుంటాయని చెప్పారు.

## పేదింటి ఆడపడుచు పెళ్లికి పుస్తె, మట్టెలు పంపిణీ



శంకరపట్నం జూన్ 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో గురువారం సోల్లేటి తిరుమల శ్రీనివాస్ ల కూతురు నందిని, విజయ్ కుమార్ ల వివాహానికి హాజరైన బిజెపి మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు హాజరై ఆడపడుచు పెళ్లికై నేనున్నానంటూ పుస్తె మట్టెలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి డి నరేందర్, పెసర అర్జున్, పిన్ని రెడ్డి సంపత్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, రాజిరెడ్డి, సారయ్య, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చితే చర్యలు తప్పవు



శంకరపట్నం జూన్ 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం పలు గ్రామాల్లో వరి కోతలు నిర్వహించి కొద్ది రోజులు గడుస్తుండగా ఇటీవల ఖరీఫ్ సాగు కోసం రైతులు వారి పంట పొలాల్లో కొయ్య కాలు, పశుగ్రాసం గడ్డిని నిప్పంటిచ్చి దగ్ధం చేస్తూ పంట పొలాల్లోని సారవంతమైన నేలను పాడు చేసుకోవద్దని మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్ సూచించారు. రైతులు కొయ్య కాలు కాల్చివేత వలన రైతులకు సారవంతమైన నేలా తయారుచేసే వాన పాముల లాంటి ప్రాణులు చనిపోయి నేలలో భూసారం తగ్గిపోతుందని మండలంలోని రైతులను హెచ్చరించారు.

## కొమ్ము అశోక్ యాదవ్ కు సన్మానం




మంచిర్యాల టౌన్, జూన్ 07, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా గొర్రెల పెంపకం దారుల సహాకార యూనియన్ చైర్మన్ కొమ్ము అశోక్ యాదవ్ కు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం దశాబ్ది ఉత్సవాల సందర్బంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యాదవ సంఘం వ్యవస్థాపకులు మాజీ ఫారెస్ట్ చైర్మన్ ఆసిఫాబాద్ జెడ్ పి టి సి అరిగేలా నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసిన జిల్లా కలెక్టర్ హేమంత్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఎమ్మెల్సీ దండే విఠల్ జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అధికారులు. అనంతరం కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ చైర్మన్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ చెన్నూర్ నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ సుమన్ కు ఘన సన్మానం చేసిన వారందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం సతీష్ యాదవ్ చిల్ల శ్రీనివాస్ యాదవ్ నరేష్ కుమార్ రాం చేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జీనియస్, అధ్యయన కేంద్రాల ద్వారా యువతలో చైతన్యం

## పల్లెప్రపంచం అధ్యక్షులు పల్లా కొండలరావు



బోనకల్,జూన్ 7 ప్రజా పాలనా ప్రతినిధి: జీనియస్, అధ్యయన కేంద్రాల ద్వారా యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయనున్నట్లు పల్లెప్రపంచం సర్వీసెస్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లెప్రపంచం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ బొప్పాళ్ళ సీతారామయ్య 27వ వర్ధంతి సభ నిర్వహించారు. కిలారు అఖిల అధ్యక్షతన జరిగిన సభలో పల్లా కొండలరావు మట్లాడుతూ కోవిడ్ సమయంలో ఆగిన జీనియస్, అధ్యయన కేంద్రాలు తిరిగి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రకృతి జీవన విధానం ద్వారా గ్రామీణాభివృద్ధిని సాధించేందుకు, అధ్యయనం ద్వారా యువతలో ఆరోగ్యకరమైన మంచి అలవాట్లను పెంపొందించేందుకు పల్లెప్రపంచం కృషి చేస్తుందని తెలిపారు. గతంలో గ్రామంలో పల్లెప్రపంచం ద్వారా చేసిన సేవాకార్యక్రమాలను వివరించారు. సిపిఎం సీనియర్ నాయకులు చలమల హరికిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో బొప్పాల సీతారామయ్య ఆయన అనుచరులు కలిసి చేసిన సేవలను, పోరాటాలను, త్యాగాలను వివరించారు. సీతారామయ్యతో పాటు ఆయన సోదరుడు శేషయ్య గ్రామంలో మరికొందరు కలిపి దళంగా ఏర్పడి మల్లెల వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఆంధ్రమహాసభ నేతృత్వంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. తరువాత కాలంలో సీతారామయ్య ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం గ్రామాలకు కమ్యూనిస్ట పార్టీ ఉమ్మడి కార్యదర్శిగా పనిచేశారన్నారు. తన కుటుంబ సభ్యులతోపాటు తనతో పాటు పనిచేసిన అన్ని కుటుంబాలను చివరికంటా పార్టీలోనే పనిచేసేలా సీతరామయ్య కృషి చేయడం విశేషమని తెలిపారు. సి.పి.ఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ సీతారామయ్య ఆశయాల కోసం నేటి యువత పని చేయాలని కోరారు. 2021 జీనియస్ పోటీలో ద్వితీయ స్థానం పొందిన కొండేటి తేజస్విని మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి రాజకీయాలక తీతంగా పల్లెప్రపంచం సర్వీసెస్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కొద్దిమంది ఈ కార్యక్రమాలలో పాల్గొంటేనే ఇన్ని విజయాలు సాధించినపుడు సహకరించేవారి సంఖ్య పెరిగితే మరిన్ని మంచి పనులు చేయవచ్చని సూచించారు. తాను జీనియస్ లో పాల్గొనడం వల్ల వ్యక్తిగతంగా చాలా అభివృద్ధి చెందానని యువత తమలోని టాలెంట్ ను వెలికి తీసుకునేందుకు జీనియస్ అనేది చక్కని వేదికగా ఉపయోగ పడుతుందని తెలిపారు. అధ్యయన కేంద్రం ద్వారా కూడా గ్రామంలో చాలామంది యువత ఉపన్యాసం చెప్పేవారిగా తీర్చిదిద్దడం జరిగిందని గుర్తుచేశారు. పల్లెప్రపంచం సభ్యులు కొండేటి అప్పారావు, రచ్చా మధుసూదన్ రావు, గ్రామ మాజీ సర్పంచి బూసి వెంకటేశ్వర్లు, సర్పంచి యర్రంశెట్టి సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు బొగ్గవరపు సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, తెలుగుదేశం నాయకులు ఏనుపోగు నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు బండి శ్రీనివాసరావు, తోటకూర మాధవరావు, దారెల్లి ఆంజనేయులు, షేక్ హస్సాన్ సాహెబ్, పరిటాల కొండలరావు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, వజ్రాల రాధాకృష్ణమాచార్యులు, గ్రామ ప్రముఖులు సాతెల్లి ఈశ్వరాచారి, షేక్ మస్తాన్, బాలు బోస్, మండెపుడి అప్పారావు, తాళ్ళూరి రామారావు, దారెల్లి వెంకటేశ్వర్లు, యండ్లపల్లి కొండలరావు, ఏడ్నూతల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా పలువురు సీతారామయ్య చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. గ్రామంలోని సీతారామయ్య స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించారు. 2023 లో గ్రామస్థాయిలో జీనియస్ నిర్వహణకు అయ్యే ఖర్చులతోపాటు 10వేల రూపాయల ప్రైజ్ మనీని ఇస్తామని సీతారామయ్య కుటుంబసభ్యులు ప్రకటించారు. జూన్ నెలాఖరులోపు జీనియస్ 2023(థర్డ్ సీజన్) కార్యక్రమంను చొప్పకట్లపాలెం గ్రామస్థాయిలో నిర్వహించనున్నట్లు పల్లా కొండలరావు తెలిపారు. జీనియస్ సెకండ్ సీజన్ లో విజేతలకు ప్రైజ్ మనీని కూడా ఇదే సభలో అందజేయనున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వంలో కులవృత్తుల అభివృద్ధికి కృషి

### రాష్ట్ర బి.సి. సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్



మంచిర్యాల బ్యూరో, జూన్ 7, ప్రజాపాలన :తెలంగాణ ప్రభుత్వంలో కులవృత్తులను అభివృద్ధి చేసేందుకు అనేక పథకాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వెనుకబడిన తరగతుల కులవృత్తులకు 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పథకాన్ని ఈ నెల 9న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బి.సి. సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు, సంగారెడ్డి నుండి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులతో బి.సి. కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం, 2వ విడత గొర్రెల పంపిణీ, ఆరోగ్య దినోత్సవం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బి.సి. సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ ఈ నెల 9న సంక్షేమ సంబురాలలో భాగంగా బి.సి. కులవృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంతో పాటు 2వ విడత గొర్రెల పంపిణీ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

**బి.సి. కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి లక్ష ఆర్థిక సహాయం**

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ బి.సి. కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 9న లాంఛనంగా కులవృత్తుల ఆర్థిక సహాయం కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ప్రతి నెల ఇవ్వడం జరుగుతుందని, కళ్యాణలక్ష్మీ మినహా ప్రభుత్వ పథకాల ద్వారా 50 వేల రూపాయల కంటే ఎక్కువగా లబ్ధి పొందని వారికి ఇందులో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని, ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్లు గ్రౌండ్ చేసి వారి ఫోటోలు వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా శరీర దృఢత్వం మంచి ఆరోగ్యం..



తల్లాడ(ఖమ్మం), జూన్ 7 (ప్రజా పాలన న్యూస్): జీ.20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమంలో బుధవారం శ్రీనివాసనగర్, పాండురంగాపురం, పినపాక గ్రామాలలో జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్లలో ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ పాల్గొని లబ్ధిదారులతో యోగ నిర్వహించారు. ఈ సందర్బంగా డైరెక్టర్ మాట్లాడుతూ యోగా చేయుటవలన మనకు కలిగే ప్రయోజనాలను వివరించారు,ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. అనేక అనాఆరోగ్య సమస్యలనుండి విముక్తి యోగ ద్వారా పొందవచ్చునని తెలిపారు .కొన్ని యోగాసనాలను ప్రాక్టీస్ చేయించారు. ఉచిత స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకొని యువతీ, యువకులు,పురుషులు,మహిళలందరు స్వయం శక్తి తో ఎదగాలని అభివృద్ధి లోకి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,రిసోర్స్ పర్సన్స్ వైష్ణవి,సుబ్బలక్ష్మి,రాజమణి, రజియా జాస్మిన్, కవిత, నాగేశ్వరావు, జె యస్ యస్ స్టాఫ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక కెసిఆర్ పై నిందలా?


### పుట్టిన పసిపాప నుంచి పండు ముసలి వరకు అభివృద్ధి ఫలాలు

### బిజెపి నాయకులకు అభివృద్ధి కనిపించడం లేదా?

### బిజెపి నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్.



చేవెళ్ల జూన్ 07,(ప్రజాపాలన): తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక విజన్ ఉన్న నాయకులని మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ...బిజెపి పార్టీ నేతలు కేసీఆర్ పై చేస్తున్న ఆరోపణలు అర్థం లేని విధంగా ఉన్నాయని అన్నారు. దేశంలోనే అజేయమైన శక్తి గా ఎదుగుతున్న పార్టీ బిఆర్ఎస్. దేశంలో కెసిఆర్ కు పెరుగుతున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ పార్టీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పుట్టిన పసి పాప నుంచి పండు ముసలి వారికి బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న బిజెపి నేతలకు కనిపించడం లేదా అని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రానికి, చేవెళ్ల ప్రాంతానికి చేసింది శూన్యం. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిందలు వేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు ప్రాంత అభివృద్ధికి సూచనలు ఇస్తే స్వీకరిస్తామని, ఏమి చేయకుండా ప్రభుత్వంపై నిందలు వేస్తే సహించబోమని హెచ్చరించారు. మతాల మధ్య చిచ్చుపెట్టే మతతత్వ పార్టీని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారని, బిజెపి పాలిత రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. అవినీతికి అవిభక్త కవల మోడీ. రైతుల ఆదాయం డబుల్ కాలేదు కానీ మోడీ దోస్తు అధాని ఆదాయం మాత్రం పెరిగింది. నల్లధనం తెస్తా అని,ప్రజల ఖాతాలలో 15 లక్షల రూపాయలు జమ చేపిన మోడీ ఇప్పుడు సమాధానం చెప్పలేక తెల్ల మొఖం పెట్టారని ఎద్దేవా చేశారు. రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ. 1,200కు పెంచింది బీజేపీ కదా! ఇది ఆలోచించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కోటి ఉద్యోగాలు వేస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మాట నిజం కాదా! కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని విమర్శించారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగానే కేంద్రం కూడా ఎకరాకు రూ. 10 వేలు ఇవ్వాలని, అందుకు రాష్ట్ర బీజేపీ నేతలు కృషి చేయాలని హితవు చెప్పారు. అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ గని, ఏఎంసీ డైరెక్టర్ ఫయాజుద్దీన్, బిఆర్ఎస్ నాయకులు వీఆర్ నర్సింలు పాల్గొన్నారు.





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 08, జూన్ 2023

## భూస్వాముల స్వీట్ రివెంజ్ : రైతు బంధు

ఈ వ్యాసం రాష్ట్రంలోనే అత్యధిక జనమైన రైతులకు వారికి ఇతర సహాయాలని నిలిపివేసి రైతుబంధు పేరిట రెండు విడతల్లో ఏటా పదివేల సహాయాన్ని అందిస్తూ స్వయంగా సాగు చేయని భూస్వాములకు కోట్లాది రూపాయలు పంపిణీ చేయడం గురించి, వారి పేరిట భూములను స్థిరీకరించడం గురించి, తద్వారా అసమానతల సమాజాన్ని పెంచి పోషించడం గురించి. అవును. సకల జనుల పోరాట ఫలితంగా సాధించిన స్వరాష్ట్రంలో 'రైతు బంధు' పేరిట 'భూస్వామ్య' బంధు కేసిఆర్ గారి ఆధ్వర్యంలో సజావుగా అమలవుతున్నది. నిజాం పాలనకు, అలాగే ఇక్కడి భూస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన మహత్తర రైతాంగ పోరాట తరుణంలో, దాన్ని అణచివేయడానికి జరిగిన సైనిక చర్య తరువాత, భూస్వామ్యులు ఎలా కాంగ్రెస్‌లో చేరి తమ పట్టును బిగించారో మనకు తెలుసు. విచారకరమైనది ఏమిటంటే, అంతకన్నా అధికంగా భూస్వాములకు తమ భూములపై సంపూర్ణ అధికారం అందించేందుకు గాను ఈ 'రైతు బంధు' పథకాన్ని ప్రభుత్వం రాజమార్గంగా ఎంచి అందివ్వడం! ఒక్క మాటలో చెప్పాలంటే రైతుల పేరిట అమలవుతున్న ఈ పథకం ఒకప్పుడు కోల్పోయిన భూస్వామ్య వ్యవస్థను తిరిగి పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నది. అది ఇక్కడి పోరాటాల స్ఫూర్తికి ఎంత వ్యతిరేకమో ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగానైనా చర్చకు రావాలి. రైతు బంధు – 'ధరణి'ల సమన్వయం భూస్వాముల పాలిట వరం. ఈ పద్ధతిలో ఏక కాలంలో అటు వెలమ, ఇటు రెడ్డి కులస్థుల ఆధ్వర్యంలో ఉన్న లక్షలాది ఎకరాల భూమికి చట్టపరంగా ఉన్న లొసుగులను పరిష్కరించి వారిని యజమానులను చేసింది. అదే సమయంలో ఆయా భూములను సాగు చేస్తున్న కౌలుదారులను, రైతు కూలీలను ఇక ఎన్నటికీ యజమానులుగా మారడానికి వీలు లేకుండా కట్టడి చేసింది. అంతేకాదు, ఈ ఒక్క పథకం ద్వారా ఆయా కులాలను రాష్ట్రంలో తమకు బలమైన ఓటు బ్యాంకుగా కేసీఆర్ ప్రభుత్వం సునాయాసంగా మార్చుకున్నది. దీన్ని మరో రకంగా చెబితే– దశాబ్దాలుగా పీడితులు, నిరుపేదలు, అణచివేతకు గురైన పేద జనం విప్లవ పార్టీల పేరిటనో, లేదా తమంతట తామో ఆర్గనైజ్ అయి కొంతకాలం పాటైనా భూస్వాముల ఆగడాలను అడ్డుకున్నారు. వారి అన్యాయాలను నిగ్గదీశారు. వారి మాటలను ఖాతరు చేయలేదు. వారి ఆటలను సాగనివ్వలేదు. 'దున్నేవాడిదే భూమి' అంటూ వారి భూములను అక్రమించుకుని ఆ స్థలంలో ఎర్ర జెండాలు కూడా పాతారు. తమ మనుగడ కోసం అనివార్యంగా పోరాట బాట పట్టి దొరలను, భూస్వాములను కొన్నిచోట్ల అయినా కొద్ది మందినైనా ముప్పు తిప్పలు పెట్టారు. అది భూస్వామ్య బలగానికి దశాబ్దాలుగా కునుకు లేకుండా చేసింది. దానివల్ల వారు పట్నాలకు వలస వచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుని లబ్ధి పొందిన ఉదాహరణలు ఉన్నప్పటికీ ఈ పేదజనంపై వారి కోపతాపాలు అలాగే ఉన్నాయి. వారి ఆగ్రహావేశాలు బాహాటంగా వ్యక్తం కాకుండా అణచిపెట్టబడి ఉన్నాయి. తమ భూములను ఏలిన ఆ మట్టి మనుషులపై నాటి నుంచి ఎర్ర జేసిన ఆ కన్నులు నేడు తెలంగాణా రాష్ట్రం సాకరమయ్యాక చల్లబడ్డాయి. కేసీఆర్ అమలు చేసిన ఈ పథకంతో అవి ఆనందబాష్పాలు రాల్చాయి. అదే స్వీట్ రివెంజ్! రైతు బంధు తాలూకు అసలు రహస్య ఎజెండా! నిజానికి రైతు బంధు పథకం రైతాంగాన్ని అణచి వేసే భూస్వామ్య పథకం. అసలు ఇందుకోసమే తెలంగాణా రాష్ట్రం సాకారమైందా అన్న విషయం కూడా కొంతకాలమైతే గానీ అందరికీ స్పష్టం కాకపోవచ్చు. ఏమైనా, గొప్ప ఆదర్శం పేరిట అమలైన ఈ పథకం దున్నేవారి హక్కును పొలాలపై నుంచి, భూములపై నుంచి శాశ్వతంగా దూరం చేసింది. కౌలుదారులను, రైతు కూలీలను శాశ్వతంగా వ్యవసాయంపై ఆధారపడేలా, వట్టి కూలీలుగా చేస్తుంది. అంతేకాదు, ప్రతి ఏటా శ్రమను దోచుకునేందుకు గాను ఈ భూస్వాములను కూర్చోబెట్టి పెంచి పోషిస్తున్నది. చట్టం ప్రకారం, న్యాయం ప్రకారం యజమానులుగా మారి తిరిగి సగర్వంగా గ్రామాలకు తరలడానికి స్వరాష్ట్రం భూస్వాములకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ ఈ పథకం. విషాదం ఏమిటంటే, తిరిగి ఏ జనమైతే ఆ భూములను సాగు చేసుకుంటున్నారో వారినే కావలిస్తే కొనుక్కోమని ఒత్తిడి తెచ్చేలా చేసింది ఈ పథకం. లేదంటే ఎప్పటికీ కూలీలుగా పడి ఉండండి అని హేళన చేసేలా చేస్తోంది. ఏటా పది వేల చొప్పున లక్షలాది ఎకరాల నుంచి కోట్లాది రూపాయలను తమ ఖాతాల్లో వేసుకోగలిగేలా అధికారాన్ని, డబ్బును, హోదాను స్థిరపరిచిన ఈ పథకం భూస్వాములకు కొండంత అండగా నిలుస్తున్నది. ఆర్థిక సహాయం పేరిట సాగులో ఉన్నా లేకున్నా వెలమ రెడ్డి కులస్థుల భూములకు శాశ్వతంగా లబ్ధి చేకూర్చి పెడుతున్నది. మీరు అడగవచ్చు, పాతిక ఎకరాలకు పైగా ఉన్న రైతు బంధు లబ్ధిదారులు కేవలం ఆరు వేలకు పైగానే ఉన్నారు కదా! మొత్తం 58 లక్షల రైతులకు మేలు జరుగుతున్న ఈ పథకాన్ని ఈ కొద్దిమందిని చూపి అది భూస్వాముల పథకం అనడం పొరబాటు కదా అని! వాస్తవానికి లబ్ధిదారుల్లో ప్రధానంగా ఉన్నది చిన్న సన్నకారు రైతులే కదా అని కూడా మీరు అడగవచ్చు. కానీ స్థూలంగా జరిగిన మేలు ఎవరికీ అన్నది మనం గమనించాలి! పెద్ద ఎత్తున మార్పు జరుగుతున్నది ఏ వర్గానికీ అన్నది పరిశీలించాలి! నిజంగా రెక్కాడితే గాని డొక్కాడని రైతులకే గనుక ప్రభుత్వం మేలు చేయాలని గనుక భావిస్తే, మొదట ఇవ్వవలసింది భూమిని సాగు చేస్తున్న కౌలుదారులకే. ద్వితీయంగా రైతు కూలీలకు భూ పంపిణీ చేయడం ఎట్లా అన్న ఆలోచన కలగాలి. కానీ ఎన్ని విమర్శలు వచ్చినా ప్రభుత్వం కౌలుదారులకు ఎట్టి పరిస్థితుల్లో సహాయం చేయనని భీష్మించుకొని కూర్చున్న సంగతి మీకు తెలిసిందే. అంతెందుకు, ఆత్మహతలు చేసుకుంటున్న రైతుల్లో అత్యధికులు ఈ కౌలుదారులు, రైతు కూలీలే అని తెలిసినా వారికి కనీసం రైతుబంధు కాదు కదా, రైతు బీమా పథకాన్ని కూడా వర్తింపజేయడం లేదన్న సంగతిని అందరం గ్రహించాలి. సరే, ఈ కౌలు రైతులను, రైతు కూలీలను వదిలేస్తే, కనీసం తర్వాత పట్టించుకోవలసిన అంశం – ప్రభుత్వం ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలో ఏర్పాటు చేసిన సీలింగ్, ఆ వెంటనే దాని ప్రకారంగా అత్యధిక భూములున్న రైతులను లబ్ధిదారులుగా గుర్తించకుండా ఈ పథకం నుంచి మినహాయించడం. కానీ ఆ దిశలో పునరాలోచన చేసే ప్రసక్తే లేదని ఎన్నోసార్లు ముఖ్యమంత్రి స్పష్టం చేయడం మనం ఎన్నోసార్లు విన్నాం. ఈ రెండు విషయాలే కాదు, ప్రభుత్వం 'రైతులంతా సమానం' అనడాన్ని కూడా చర్చలోకి తీసుకోవాలి. వాస్తవానికి భూస్వాములను రైతులుగా చూపుతూ, అసలు సాగు చేసుకుంటున్న కౌలు రైతులను అనర్హులని చేసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారంటేనే దీని ఉద్దేశం ఆచరణలో అసమానతల స్థిరీకరణ అని గ్రహించాలి. వాస్తవానికి ప్రభుత్వ పథకాలు దీర్ఘకాలికంగా ప్రజల సమానత్వానికి బాటలు వేయాలే గాని ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ భూస్వామ్య వ్యవస్థకు కాపలా కాయరాదు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో సాగిస్తున్న పరిపాలన నిరుపేదల అభ్యున్నతి పేరుతో భూస్వామ్యాన్ని బలోపేతం చేయడంగా స్పష్టమవుతూ ఉంది. కనుకే ఈ పథకాన్ని 'భూస్వామ్య బంధు'గా చెప్పాల్సి వస్తుంది. అలాగే ఇది తెలంగాణాలో ఇదివరకు జరిగిన రైతాంగ పోరాటాల ద్వారా ఒసిగిన ఫలితాలకు, స్ఫూర్తికి శాశ్వతంగా గండి కొట్టే కుట్రగానూ ఎంచవలసి ఉన్నది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ దిశగా లోతైన విశ్లేషణలు జరగాలి.


# రాజదండం వెనుక కట్టు కథ !




రాజ్యాన్ని ధర్మబద్ధంగా పాలించాలంటూ కొత్తగా నియమితుడైన రాజుకు సాంప్రదాయంగా ప్రధాన మత గురువు అందించే రాజదండమే ఇది. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య రిపబ్లిక్‌లో ఇటువంటి భావనకే స్థానం లేదు. పైగా పార్లమెంట్‌లో ప్రధాన స్థానంలో ఇటువంటి మతపరమైన చిహ్నాన్ని వుంచడమనేది లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్ స్వభావానికే పూర్తి విరుద్ధం. మే28న కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని 20 ప్రతిపక్ష పార్టీలు బహిష్కరించాయి. ప్రభుత్వ, పార్లమెంట్ అధినేత అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పక్కకు పెట్టి కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆ కారణంతోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. ప్రభుత్వ అధినేతను పార్లమెంట్‌పై బలవంతంగా రుద్దుతూ రాజ్యాంగపరంగా తీసుకున్న అనౌచిత్య చర్య ప్రతిపక్షాల నిరసనకు చట్టబద్ధమైన కారణంగా వుంది. వాస్తవానికి ప్రారంభోత్సవం రోజున జరిగిన పరిణామాలు ఈ కార్యక్రమానికి దూరంగా వుండాలన్న ప్రతిపక్షాల నిర్ణయాన్ని మరింత బలపరిచాయి. ఆనాడు వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటన్, జవహర్‌లాల్ నెహ్రూకు అధికారాల బదలాయింపునకు గుర్తుగా అందచేసిన రాజదండాన్ని పార్లమెంట్ లోపల నెలకొల్పనున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అకస్మాత్తుగా ప్రకటించారు. అమిత్ షా మాటల్లో చెప్పాలంటే, "పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు రాజదండాన్ని అప్పగించడం ద్వారా భారతదేశ అధికార బదలాయింపు జరిగింది.'' అని పేర్కొన్నారు. ఆ రకంగా బ్రిటీష్ వారి నుండి కొత్త ప్రభుత్వానికి 'అధికార బదలాయింపు'ను సూచించేలా హిందూ మతపరమైన కల్పిత కథనం రూపొందించబడింది. అధికార బదిలీని ప్రతిబింబించేలా భారతీయ కార్యక్రమం ఏదైనా వుందా అని లార్డ్ మౌంట్‌బాటన్, జవహర్‌లాల్ నెహ్రూను అడిగినట్లు అధికారికంగా తెలియచేయబడింది. అప్పుడు నెహ్రూ, కాంగ్రెస్ నేత రాజగోపాలాచారిని దీని గురించి సంప్రదించగా, ఆయన తమిళనాడు లోని మతపరమైన మఠాలను సంప్రదించి, అధికార బదిలీకి ప్రతీకగా రాజదండం వుండాలని సూచించారు. రాజ్యాంగ నిర్ణాయక సభ అధికారిక సమావేశానికి ముందుగా ఆగస్టు 14వ తేదీ రాత్రి లార్డ్ మౌంట్‌బాటన్ ఆ రాజదండాన్ని నెహ్రూకు అందచేశారని తెలియచేయబడింది. అయితే, రాజదండం గురించి అసలు వాస్తవం, చరిత్ర ఏమిటి? అధికార బదిలీకి ఉపయోగించే గుర్తు గురించి మౌంట్‌బాటన్, నెహ్రూను అడిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేదా రికార్డులు లేవు. అసలు ఈ విషయంలో రాజాజీ పాత్ర వుందన్నట్లుగా కూడా ఎలాంటి ఆధారం లేదు. వాస్తవానికి, మౌంట్‌బాటన్, నెహ్రూకు రాజదండాన్ని అందచేయలేదు. ఆగస్టు 13వ తేదీ సాయంత్రం మౌంట్‌బాటన్ కరాచి వెళ్ళారు. తిరిగి ఆగస్టు 14వ తేదీ రాత్రి పొద్దుపోయిన తర్వాత వచ్చారు. తమిళనాడు లోని శైవ మఠం ఆధ్వర్యంలో ఈ దండం తయారుచేయబడింది. దాన్ని ఢిల్లీకి తీసుకువచ్చి 14వ తేదీ రాత్రి నెహ్రూ నివాసంలో ఆయనకు అందచేశారు. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక కార్యక్రమం లేదు, ఇదంతా కేవలం అనధికారిక వ్యవహారం మాత్రమే, ఇతర అనేక బహుమతుల్లాగానే దీన్ని కూడా నెహ్రూ స్వీకరించారన్నది వాస్తవం. తర్వాత దాన్ని అలహాబాద్ మ్యూజియంలో పెట్టారంటేనే నెహ్రూ ఆ విషయాన్ని ఎలా చూశారన్నది అర్థమవుతోంది. 14వ తేదీ రాత్రి ఈ రాజదండాన్ని అప్పగించడం ద్వారా అధికార బదిలీ జరిగిందంటూ కట్టు కథలు చెప్పడాన్ని చూస్తుంటే, హిందూ రాజ్యాన్ని పునరుద్ధరించడం ద్వారా శతాబ్దాల తరబడి సాగిన బానిసత్వ పాలన ఎలా అంతమొందించబడిందో చెప్పడానికి ఆర్ఎస్ఎస్–బిజెపి అల్లిన కథనానికి సరిపోతుంది. ఆనాటి నేతలకు కల్పిత పాత్రలను అంటగడుతూ చారిత్రాత్మకంగా దీనికో కథనాన్ని కల్పించడం ద్వారా అధికార బదిలీ కార్యక్రమానికి హిందూ మతం రంగు పులమగలిగారు. ఈ రాజదండం అధ్యాయం కల్పిత గాథను రూపొందించింది ఆర్ఎస్ఎస్ సైద్ధాంతికవేత్త ఎస్.గురుమూర్తి. 2021లో తమిళ పత్రికలో దీని గురించి ఆయన రాశారు. మే 28వ తేదీ ఉదయం ఈ రాజదండాన్ని పట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ మత గురువులు, మతాధిపతుల ప్రదర్శనకు ముందు నడవడం, దాన్ని లోక్‌సభలో సభాపతి కుర్చీ వెనుక ప్రతిష్టించడమన్నది, హిందూ దేశాన్ని అనుకరిస్తూ కొత్త భారతదేశాన్ని ప్రతిష్టించడంలో భాగంగానే వుంది. ఇది లౌకిక ప్రజాతంత్ర రిపబ్లిక్ భావజాలానికి పూర్తి విరుద్ధం. రాజ్యాన్ని ధర్మబద్ధంగా పాలించాలంటూ కొత్తగా నియమితుడైన రాజుకు సాంప్రదాయంగా ప్రధాన మత గురువు అందించే రాజదండమే ఇది. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య రిపబ్లిక్‌లో ఇటువంటి భావనకే స్థానం లేదు. పైగా పార్లమెంట్‌లో ప్రధాన స్థానంలో ఇటువంటి మతపరమైన చిహ్నాన్ని వుంచడమనేది లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్ స్వభావానికే పూర్తి విరుద్ధం. వి.డి.సావర్కర్ జయంతి అయినందునే మే 28వ తేదీని కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి ఎంచుకున్నారు. కొత్త భారతదేశం ఎలా నిర్మించబడుతుందో చెప్పడానికి ఇది కూడా ఒక సంకేతం. తొలుత స్వాతంత్ర్య సమరయోధునిగా పోరాటం మొదలుపెట్టిన సావర్కర్ తదనంతర కాలంలో అండమాన్ సెల్యులార్ జైలు నుండి విడుదలైన తర్వాత బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని విరమించుకున్నాడు. పదే పదే క్షమాభిక్ష కోరుతూ పిటిషన్లు పెట్టుకున్న అనంతరం ఆయనను జైలు నుండి విడుదల చేశారు. ఇక ఆ తర్వాత పూర్వపు పాలకులు, ముస్లింలకు వ్యతిరేకంగా పోరాటం జరపడంపై, హిందూత్వను పునరుద్ధరించడంపై ఆయన తన దృష్టిని మరల్చాడు. ఆయన హిందూత్వ భావనను సమర్థించిన బిజెపి పాలకులు, వేలాది సంవత్సరాల బానిసత్వ పాలనను అంతమొందించడమే హిందూ రాష్ట్ర స్థాపనగా చూశారు. అదే రోజున, కొత్త పార్లమెంట్ భవనానికి కొద్ది వందల మీటర్ల దూరంలోనే శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న మహిళా రెజ్లర్లను పోలీసులు దారుణంగా ఈడ్చుకెళుతూ అరెస్టు చేశారు. దీంతో ఈ రాజదండం ధర్మపాలనను ప్రతిబిం బిస్తుందన్న బిజెపి పాలకుల వాదన ఘోరంగా దెబ్బ తింది. ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొంటున్న నూతన భారతదేశ చిహ్నాలు...అయోధ్యలో రామాలయ నిర్మాణం, సెంట్రల్ విస్తా, కొత్త పార్లమెంట్ భవనం...ఇవన్నీ కొత్త నిరంకుశ హిందూత్వ రాజ్య లక్షణాలుగా వున్నాయి. ఈ భాష్యానికి అనుగుణంగా చరిత్రను వక్రీకరించడం, సృష్టించడం చేస్తున్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం ఎక్కడ?

కార్పోరేట్ స్కూళ్లలో ఫీజుల మోత మోగుతోంది. ఇది ఏటా విద్యార్థుల తల్లిదండ్రులకు భారమవుతోంది. విద్యాశాఖాధికారులు గానీ, ప్రభుత్వం గానీ ఆ స్కూళ్లపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఫీజులను కట్టడి చేస్తామంటూ తొమ్మిదేళ్ల నుంచి చెబుతున్న మాటలను ప్రభుత్వం ఆచరణలో పెట్టడం లేదు. ప్రొ. తిరుపతిరావు కమిటీ అంటూ కొన్ని రోజులు, మంత్రుల కమిటీ అంటూ కొన్ని రోజులు ప్రభుత్వం కాలయాపన చేసింది. చివరికి ఈ కమిటీలు ఇచ్చిన సిఫారసులను పక్కన పెట్టింది. దీంతో స్కూళ్ల యాజమాన్యాలు ఫీజులు మళ్లీ ఎంత పెంచుతారోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 10,700 పైచిలుకు కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ఉండగా, వీటిలో దాదాపు 32 లక్షల మంది చదువుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరుగుతోంది. గత సంవత్సరం ఫీజు కంటే 25 నుంచి 50 శాతం వరకు ఫీజులు ప్రైవేట్ సూళ్లు పెంచుతున్నాయి. స్కూళ్ల స్థాయి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫీజులు పెంచుతున్నారు. ఆఖరికి పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు రేటు పెట్టి అమ్ముతున్నారు. నిజానికి స్కూళ్ల పరిధిలో ఇవి అమ్మకూడదనే ప్రభుత్వ నిబంధన ఉన్నా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కొన్ని సూళ్లకు మౌలిక సదుపాయాలు లేకపోయినా అధికారులు అనుమతులు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై 2017 మార్చ్ నెలలో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసింది. ఆ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని స్కూళ్లలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అందులో ఏటా 10 శాతం ఫీజు పెంచుకోవచ్చని ప్రతిపాదించింది. అయితే ఫీజుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచాలని సూచించింది. స్కూల్ ఫీజుల పెంపును నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయించింది. 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో 11 మంది మంత్రులతో ఫీజు నియంత్రణకు విధివిధానాలు రూపొందించేందుకు ఉప సంఘాన్ని నియమించింది. ఈ కమిటీ కూడా ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్‌లో 10 శాతానికి మించి ఫీజు పెంచడానికి వీలులేదని సిఫారసులు చేసింది. వీటిపై ప్రత్యేక చట్టం చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలి. కానీ ఆ ప్రయత్నం జరగలేదు. ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వ పెద్దలు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి ఏ విద్యా సంస్థనైనా ట్రస్ట్ పేరిట నడపాలి. దానికి ఒక గవర్నమెంట్ బాడీ ఏర్పాటు చేయాలి. అయితే కార్పొరేట్ పాఠశాలలలో నామమాత్రంగా గవర్నమెంట్ బాడీ చూపిస్తున్నా, అధికారం మొత్తం యాజమాన్యం చేతుల్లో ఉంటోంది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణలో ఉండేటట్టు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



## కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి,ప్రజా పాలన ప్రతినిధి: కార్పొరేషన్ పరి ధిలో బాపూజీ నగర్ మరియు శిబిరంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్కే పరిశీలిం చారు. బాపూజీ నగర్ కమ్యూనిటీ హాల్ మరియు నగర్ ప్రధాన ఆర్చి వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు మరియు శిబిరం కమ్యూనిటీ హాల్ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సూచన చేశారు.మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని బాపూజీ నగర్ మరియు శిబిరం ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు.తుది దశకు చేరుకున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆర్కేసూచించారు.కార్పొరేట్ తరహా కళ్యాణ మండపాల వలే రూపుదిద్దుకుంటున్న ఈ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆర్కేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి రూరల్ మండలంలోని పాకాల పాడు తెలుగు యువత ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా తెలుగు యువత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు శ్రీ కన్నా గారి వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మన్యం శివ నాగమల్లేశ్వర ( అబ్బూరు మల్లి )పాల్గొన్నారుఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ గారు యలైనైడి రామస్వామి , ముక్కపాటి రామచంద్రయ్య , కోయ లక్ష్మయ , కట్టా రమేష్ ,ఎల్ రవి , పాకాల పాడు సీనియర్ నాయకులు సత్యనారాయణ ,శ్రీనివాస రావు అప్పారావు , గన్నమనేని శ్రీనివాసరావు గారు , షేక్ అనీఫ్,పెద్దమొక్కెన సర్పంచ్ సాంబశివరావు ,కట్టమూరు మాజీ సర్పంచ్ అప్పారావు ,కాలి ప్రసాద్ గ సుధీర్ ,షేక్ బాబు ,పాకాల పాడు గ్రామస్తులు మరియు కట్టమూరు ,పెద్దమక్కేనా అబ్బూరు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , నాయకులు పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 07, ప్రజాపాలన :తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8న నిర్వహించనున్న ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని షాదిఖానా ఫంక్షన్హాల్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా పంచాయతీ అధికారి తో కలిసి తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులతో ఊరూరా చెరువుల పండుగపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8న ఊరూరా చెరువుల పండుగను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి చెరువుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. చెరువు కట్టను అందంగా అలంకరించాలని, బోనాలతో డప్పు, వాయిద్యాల నడుమ చెరువు వద్ద చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని, విద్యుత్ లైటింగ్, మంచి సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేసి పాటలు ప్లే చేయాలని, గత 9 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి తెలియజేసేందుకు మైక్, డి.జె. సిస్టమ్ ఉండేలా చూసుకోవాలని, రాత్రి 8 గం? లోగా కార్యక్రమం పూర్తి చేసేలా చర్యలు తీసుకునేలా చూడాలని, బతుకమ్మ, కోలాటం సంబంధిత సామాగ్రి అందుబాటులో ఉంచాలని, బతుకమ్మ, బోనాలకు హాజరయ్యే వారి వివరాలతో జాబితా తయారు చేసుకోవాలని తెలిపారు. ఆహార సంబంధిత ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ప్రతి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి 25 వేల రూపాయల చొప్పున అడ్వాన్స్ అందించడం జరిగిందని, ఏర్పాట్లపై రాజీ పడకుండా పని చేయాలని, రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదికలకు అందించిన నిధులలో మిగిలిన వాటిని వినియోగించాలని, అదనపు ఖర్చులను అందించడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, నీటిపారుదల అధికారులు, సర్పంచ్ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్లెక్సీల ఏర్పాటు, కరపత్రాల పంపిణీ చేపట్టాలని తెలిపారు. కార్యక్రమ నిర్వహణ సంబంధించిన చెక్ లిస్టును అందించడం జరుగుతుందని, ఆ ప్రకారంగా ఏర్పాట్లు చేయాలని, ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే అధికారులను సంప్రదించాలని తెలిపారు. డప్పు వాయిద్యాలు, కట్ట మైసమ్మ పూజా సామాగ్రి, పూజారులను ఏర్పాటు చేసుకోవాలని, భోజనాలు చేసే ప్రదేశాలు, బతుకమ్మ ఆడే ప్రాంతాలను శుభ్రంగా ఉ చాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని, స్థానిక యువతను సమన్వయం చేసుకొని పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడమే లక్ష్యం

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 26 వ డివిజన్ 28 వ వార్డు సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి అంగిరేకుల నాగేశ్వరరావు గొల్లభామ, కోఆర్డినేటర్ కోలా నాగాంజనేయులుతో కలిసి బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కాకానీ నగర్లో విస్తృతంగా పర్యటించి 412 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణుకి ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలికారు, కర్పూర హారతులు పట్టారు. శాలువలతో ఘనంగా సత్కరించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేర్చినట్లు మల్లాది విష్ణు తెలిపారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు.. పేదల కోసం ఏ ఒక్క మంచి కార్యక్రమం చేపట్టలేకపోయారని ఆరోపించారు. కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవన స్థితిగతులలో సమూల మార్పులు తీసుకొచ్చారని చెప్పుకొచ్చారు. అనంతరం ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు సూచనలు చేశారు.కంటి చూపు మందగించిన శాఖమూరి సాయిబాబు అనే వ్యక్తికి వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కళ్ల పరీక్షలు నిర్వహించడమే కాకుండా కళ్లద్దాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు ద్వారా జగనన్న ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నార్త్ ఎమ్మార్వో దుర్గాప్రసాద్, ఆర్.ఐ.ప్రసాద్, సీడీఓ జగదీశ్వరి, నాయకులు బాడిద అప్పారావు, డి.శంకర్, పారా ప్రసాద్, బి.రాజు, ఎం.శ్రీనివాస్, సిద్ధాబత్తుల రమణ, పసుపులేటి కోటేశ్వరరావు, బాడిత సత్యవతి, బెజ్జం రవి, భోగాది మురళి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయలేదు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఏనాడు వమ్ము చేయలేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇక్కడ పోటీ చేసినప్పటికీ తాను స్థానికుడినని నిత్యం అందుబాటులో ఉంటానని నియోజకవర్గ ప్రజలు భావించి తనను గెలిపించారని వారి నమ్మకాన్ని పూర్తిస్థాయిలో నిలబెట్టుకున్నానని ఆయన పేర్కొన్నారు. బుధవారం రెండవ పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా 33 వ వార్డులో 41 లక్ష 50 వేల రూపాయలతో శ్రీరాంపురం పంట కాలువ వద్ద నుండి డిఎన్ఆర్ కాలేజీ రోడ్డు హన్సి కళ్యాణమండపం వరకు నిర్మించిన బీటీ రోడ్, సిసి డ్రైన్ ఆర్సీసీ స్లాబ్ కల్వర్టును ప్రారంభించారు. అనంతరం 31 వ వార్డు బలుసుమూడి లో రూ. కోటి లక్ష 50 వేల రూపాయలతో నిర్మించే కొత్త రామాలయం నుండి ఆదిత్య జూనియర్ కాలేజీ వరకు సిసి రోడ్, సిసి డ్రైన్ ఆర్సీసీ స్లాబ్ కల్వర్ట్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేదిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నానని కరోనాలో సైతం ప్రజల మధ్యనే ఉన్నానని గుర్తుచేశారు. ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి పనులు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించినట్లుగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అయితే నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రతిపక్షాలు ఈర్ష్య, ద్వేషం పెంచుకుని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని దయచేసి ప్రజల కోరిక మేరకు జరుగుతున్న నియోజవర్గ అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ తప్పులు జరిగితే వాటిని తన దృష్టికి తీసుకురావాలని ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే హితవు పలికారు. భీమవరం నియోజకవర్గంలో నవరత్నాల రూపంలో నాలుగేళ్ల కాలంలో ప్రజలకు రూ. 12 వందలకోట్ల మేర లబ్ది జరిగిందని అన్నారు. అభివృద్ధికి ఆటంకాలు కలిగించి అవాంఛనీయ సంఘటనలు జరిగేలా, ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే విధంగా ఎవరైనా చేయాలనుకుంటే అది చాలా తప్పిదమని ప్రజలు హర్షించరని, దయచేసి జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు సంతోషంగా ఉన్నారనే విషయాన్ని ప్రతిపక్షాలు తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, తోట బోగయ్య, కోడె యుగంధర్, పలువు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు



నందిగామ జూన్ 7 ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులను పర్మి నెంట్ చేసి , మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 31 నుండి జూన్ 9వ తేదీ వ రకు జరిగే రాష్ట్ర ప్రచార జాత బుధవారం మున్సిప ల్ కార్యాలయం వద్దకు చేరుకున్నది. ఈ సందర్భంగా పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూ ని యన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పారి శుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమ లు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశు ద్ధ కార్మికులు ఎంప్లాయిస్ సమస్యలు వారం రోజుల్లో పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభు త్వం నాలుగు సంవత్సరాలు దాటినా కూడా పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు పెంచకపోవడం దు ర్మార్గమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఆప్కాస్ సిబ్బంది పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నూకరాజు రాష్ట్ర నాయకులు జీ లక్ష్మి, నాయుడుఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్సిహెచ్ శ్రీనివాస్, జిల్లా కా ర్యదర్శి ఎ. కమల , నందిగామ సిఐటియు కార్యదర్శి కే గోపాల్, నందిగామ మున్సిపల్ వర్కర్స్ యూనియ న్ అధ్యక్ష కార్యదర్శులు సాల్మెట్ నరేష్, సైదా, మాణిక్యం, పిచ్చయ్య, గరికపాటి ప్రసాద్, రుతుమ, బేబీ, రా జరత్నం ,నతానీలు కార్మికులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : క్రీడలను కాలక్షేపానికి కాకుండా దేశ ప్రగతికి పాటు పడేలా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఆటల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక కేజిఅర్ఎల్ కళాశాల క్రీడా మైదానంలో భీమవరం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంటును బుధవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. 10 రోజులపాటు ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని విజేతలకు రూ. లక్ష, రన్నర్స్ కు రూ. 50 వేలు ప్రైజ్ మనీగా అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, పార్టీ నాయకులు తోట బోగయ్య, కోడె యుగంధర్, క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు చుక్క కిషోర్, చందు, నర్సి, బైరెడ్డి రామకృష్ణ, జాన్, ప్రిన్స్ సురేష్, శివరాం, ఆకుల ప్రసాద్, రాజేష్, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి



మచిలీపట్నం కలెక్టరేట్ జూన్ 7: ప్రజాపాలన: మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించిన రాష్ట్ర వైద్య మౌలిక వసతులు అభివృద్ధి సంస్థ విసి ఎండి డి. మురళీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎమ్మెల్యే పేర్నిరాష్ట్ర వైద్య మౌలికవసతుల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. మురళీధర్ రెడ్డి జిల్లా కలెక్టర్ పిరాజాబాబు, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య నాని లతో కలిసి బుధవారం స్థానిక మెడికల్ కళాశాల సందర్శించి భవన నిర్మాణాలప్రగతి, నిర్మాణాలు పూర్తయిన భవనాలలో సౌకర్యాల కల్పన వంటి అంశాలు పరిశీలించారు. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎండి జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. మెడికల్ కళాశాలలో ఈ ఏడాది అడ్మిషన్లు ప్రారంభించుటకు హాస్టల్ భవనాలు, ల్యాబ్స్ భవనాలు షెడ్యూల్ ప్రకారంపనులు పూర్తి చేయాలని ఆదేశించారు.నీటి సరఫరా కోసం 8.8 కోట్లు మంజూరు చేసినట్లు, ఈ పనులు వెంటనే చేపట్టెల టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి అన్నారు.150 మంది విద్యార్థులకు హాస్టల్ వసతికి నిర్మిస్తున్న భవనాలలో వసతి సౌకర్యాలతో పాటు తాగునీటి సౌకర్యంకల్పించుటకు సంపు పాయింట్ నుండి పైప్ లైన్ కనెక్షన్లు వంటి పనులు పూర్తి చేయాలన్నారు. హౌస్ కీపింగ్ సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా పనులు, ఇంటర్నెట్ సౌకర్యం, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆడియో వీడియో సిస్టం ఏర్పాటు పనులు, అంబులెన్స్ లు, ల్యాబ్స్ లో పరికరాలు ఏర్పాటు, ఏసీ సౌకర్యం పనులు ఎంతవరకు వచ్చాయి ఆరా తీశారు.మైక్రోబయాలజీ వంటి నాలుగు విభాగాలకు నాలుగు లేబరేటరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు శానిటేషన్, సెక్యూరిటీ ఏర్పాటుచేయాలని పెస్ట్ కంట్రోల్ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ సంబంధించి పక్కాగా పై కప్పుతో ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలం లోగా డ్రైనేజీ నిర్మాణ పనులు, అప్రోచ్‌రోడ్లు అప్రోచ్ రోడ్లు పూర్తి చేయాలని అన్నారు హాస్టల్లో వద్ద ల్యాబ్స్ వద్ద తాగునీటి సరఫరాకు అవసరమైనన్ని వాటర్ డిస్పెన్సర్లు, ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేయాలని ఎండి సూచించారు. హాస్టల్లో ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విండోలకు మస్కిటో నెట్లు, హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలనీ, వైద్య పరికరాలు కళాశాలకు పంపామని, అవి తీసుకుని స్టాక్ ఎంట్రీలు పక్కాగా నమోదు చేయడంతో పాటు స్టోర్ ఇన్చార్ట్ లను ఏర్పాటుచేయాలన్నారు. జూలై నుండి ఇన్నాలేషన్ పనులు మొదలు పెట్టాలన్నారు. వచ్చేవారం ముఖ్యమంత్రి సమీక్షిస్తారని విలువగావనులన్నీ కొలిక్కి రావాలన్నారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇక్కడకు వచ్చి కార్యకలాపాలు ప్రారంభించాలని సూచించారు గర్ల్సహాస్టల్ కాంపౌండ్ వాల్ పూర్తి చేయాలని అన్నారు అడ్మిషన్లు ముందు పిల్లలు వారి తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి వసతులుచూసుకుంటారని, వారిలో సానుకూల దృక్పథం కలిగేలా పనులన్నీ సకాలంలో పూర్తిచేసి ఇతర కళాశాలలకు మోడల్ గాతీర్చిదిద్దాలని ఎండి సూచించారు. కేవలం ప్రధాన భవనాలు నిర్మాణం పూర్తి చేస్తే అంతా అయిపోయినట్లు కాదని, వసతుల కల్పనముఖ్యమని గుర్తుంచుకోవాలన్నారు.స్థానిక సర్వజన ఆసుపత్రి లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పత్రిలోరెండు లిఫ్టులు మరమ్మత్తులు అవసరమని, కాన్ఫరెన్స్ హాల్ అవసరమైన మరమ్మత్తులు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయాల్సిఉందని ఆసుపత్రి సూపర్డెంట్ తెలుపగా, అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపాలనీ సూపర్నెంట్ ను ఆదేశించారు. రెండుబస్సులు ఏర్పాటు చేయాలని తెలుపగా వాటి కొనుగోలుకు చర్యలు తీనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వైద్య సేవల మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ సూపర్నెంట్ ఇంజనీర్ బలరాం రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి రవీంద్రబాబు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ఆశాలత, మేఘ ప్రతినిధులు కృష్ణారెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

# బీ.సి కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం 9న లాంచనంగా ప్రారంభం .. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్



ఇబ్రహింపట్నం జూన్ తేది 7 ప్రజాపాలన ప్రతినిధి బీసి కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం, రెండవ విడత గొర్రెల పంపిణీ తదితర అంశాల పై నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రిబీసి కులవృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని జూన్ 9న సంక్షేమ సంబురాల దినోత్సవం నాడు లాంచనంగా ప్రారంభించాలని రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం సంగారెడ్డి నుండి ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనగా, హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బి.సి. సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బి.సి. కుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ లతో సమావేశం నిర్వహించారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం బీసి కులవృత్తులు, చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయలను గ్రాంటుగా అందించటానికి జూన్ 9న సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి సహాయం అందించాలన్నారు. బీసీ కుల, చేతి వృత్తుల వారు ఆన్ లైన్ లో సాయంత్రం వరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల ఎంపిక చేయాలన్నారు. జూన్ 9న లాంచనంగా ప్రారంభిస్తున్నామని, జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించిన తరువాత విచారణ చేపట్టి ప్రతి నెలా దశల వారిగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. కులవృత్తుల వారికి అందించే ఆర్థిక సహాయం కోసం కుల, ఆదాయం ధృవీకరణ పత్రం మొదలగు పత్రాలతో జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి సూచించారు.జూన్ 20 వరకు ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల జాబితా జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆమోదం పొందిన తర్వాత వెబ్ సైట్ లో పెట్టాలని, జాబితా సీరియల్ ప్రకారం ప్రతి నెలా 15 తేదీ లోపు పారదర్శకంగా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జూన్ 9న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సూచించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బీసీ కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని, దీనిని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్ ను గ్రౌండ్ చేసి వారి ఫోటోలు వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జూన్ 9న లాంచనంగా కులవృత్తుల ఆర్థిక సహాయ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ప్రతి నెలా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లబ్ధి పొందని వారికి ఇందులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కూడా చేయాలని సూచించారు. జూన్ 14న నిర్వహించే వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గానికి అదనంగా లక్ష రూపాయల నిధులు వైద్య శాఖ నుంచి విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు. పండుగ వాతావరణంలో వైద్య శాఖ దినోత్సవం నిర్వహించాలని సూచించారు. వైద్యశాఖలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు అవార్డులు అందించాలన్నారు. వైద్య శాఖలో పనిచేసే మహిళ ఉద్యోగులకు చీరలు పంపిణీ చేయాలని, కెసిఆర్ న్యూట్రిషన్ పథకం ప్రారంభించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని, వైద్య విద్యార్థులను వేడుకలకు ఆహ్వానించాలని, ఆరోగ్యశ్రీ సేవలు, డయాలసిస్, కంటి వెలుగు, కేసిఆర్ కిట్ లబ్దిదారులు పాల్గోనేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హరీశ్ , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి విమల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

**ముగింపు సభకు భారీగా మండల కాంగ్రెస్ సైనికులు తరలండి**



బోనకల్ జూన్ ఏడు ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని కాంగ్రెస్ కంచుకోట పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ నివాసం వద్ద మధిర శాసన సభ్యులు సిఎల్పీ నాయకులూ మల్లు భట్టి విక్రమార్క మండుటెండను సైతం లెక్కచేయకుండా తలపెట్టిన పీపుల్స్ మార్చి పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేసేందుకు బుధవారం పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ప్రజాసమస్యలపై చేపట్టిన పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ఈనెల 25వ తేదీన ఖమ్మం పట్టణంలో మహా సంగ్రామం మాదిరి ముగియబోతున్న సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అభిమానులు సానుభూతిపరులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారావు మాట్లాడుతూ అగ్నిగుండంలో సైతం తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా,ప్రజా సమస్యలే ఎజెండాగా ఏక్కడికక్కడ బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడుతూ,అలుపెరగని దీక్షనిపూనీ జూన్25 తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభతో ముంగించడమే కాక ఈ సభ ద్వారా రాష్ట్ర కార్యకర్తలను ఉత్తేజపరిచేలా కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి,రాష్ట్రస్థాయి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని అదే సభాస్థలిపై నుంచి సమర శంఖం పూరించనున్నారని తెలియజేశారు. మండలంలోని నాయకులు,ప్రతి కాంగ్రెస్ కార్యకర్త,సానుభూతిపరులు కాంగ్రెస్ జెండా చేతబట్టి వేలాదిగా తరలివచ్చి, భారీ ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ,మండల ఎస్ఎస్సి సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యాభద్రు, బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గంగసాని రాఘవరావు తాటికొండ అచ్చయ్య,దమాల బాబూ,ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చేతివృత్తుల రుణాలకు దరఖాస్తు



బోనకల్, జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలలోని చేతివృత్తుల వారికి లక్ష రూపాయల రుణాలు మంజూరు చేయుటకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు కోరడమైనది. బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగినది. బోనకల్ తహసిల్దార్ సంగుశ్వేతకు వారి దరఖాస్తులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పంతంగి శ్రీను,రావుట్ల కోటాచారి,రావుట్ల వెంకటాచారి, చిట్టూరి కృష్ణమాచారి ఏల్ది రామాచారి వజ్రాల రామకృష్ణ, సైదాచారి, పంతంగి సురేష్, రావట్ల హరి, లక్ష్మీపురం చారి, కొండూరి కోటేశ్వరరావు, చిట్టినోజు సతీష్ కుమార్ తరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

**జూన్ 11న చలో కొత్తగూడెం,గోడ పత్రిక ఆవిష్కరణ**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి పిలుపు**



చేవెళ్ల మే 7, (ప్రజాపాలన):జూన్ 11న భద్రాది కొత్తగూడెం లో జరిగే సిపిఐ ప్రజా గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బుధవారం చేవెళ్లలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బహిరంగ సభ గోడ పత్రికనుసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరై విడుదల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 11న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన భారీ బహిరంగ సభకు కర్షకులు కార్మికులు రైతులు పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ భారీ బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డి రాజా గారు హాజరవుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాయని ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వాలు కేసులు పెడుతున్నాయని ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసమే ఈ సిపిఐ ప్రజా గర్జన సభ అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బుల్ మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్ షాబాద్ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య పాండు చారి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల అనసూయ స్వరూప రమాదేవి తదితరులు పాల్గొన్నారు .

## తరాలు మారిన తలరాతలు మారని గీత కార్మికులు



శంకరపట్నం జూన్ 7 ప్రజాపాలన రిపోర్టర్ :శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మోకు దెబ్బ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తుల సంక్షేమం కోసం జూన్ 8 నిర్వహించే వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల ప్రవీణ్ మాట్లాడుతూ... వందల సంవత్సరాలు గడిచిన మార్పు రాని ఆటవిక వేషధారణతో ఉపాధి మార్గం కోసం ప్రాణాలను ప్రాణంగా పెట్టి వృత్తిని చేపట్టి జీవిస్తున్న గౌడన్నలు క్రింద పడే ప్రాణాలు కోల్పోతుంటే వారి కుటుంబ సభ్యుల అర్థనాదాలు వినిపించుకునే నాధుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తము చేసాడు. చెట్టు పై నుండి పడిన గీత కార్మికునికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా నిర్నిత కాలవ్యవధిలో అందించాలని, ప్రతి గీత కార్మికులకి ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనం అందించాలని, రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేద గీత కార్మికుడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని, జనాభా నిష్పత్తి ప్రకారంగా గౌడులకు చట్టసభలలో సీట్లు కేటాయించాలని, వృత్తిలో గాయపడిన కార్మికునికి ప్రభుత్వమే పూర్తి వైద్య సదుపాయం కల్పించాలని, ప్రతి గ్రామంలో 560 జీవో ప్రకారం గ్రామ గౌడ సంఘానికి 5 ఎకరాల భూమిని కేటాయించి హరితహారం పథకం కింద హైబ్రిడ్ రకం ఈత తాటి చెట్లు అందుబాటులోకి తెచ్చి పెంచాలని, నీరా పాలసీ విధానాన్ని కేవలం హైదరాబాదులోనే కాకుండా ప్రతి జిల్లా మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని, వైన్ షాపులలో గౌడ సంఘాలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి డిపాజిట్లు లేకుండా దరఖాస్తుల స్వీకరించాలని, తదితర 20 డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో పై డిమాండ్ల సాధన కోసం సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, రానున్న ఎన్నికల్లో స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీకి మద్దతునిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు చెరుకు శివకుమార్ గౌడ్, సభ్యులు గుర్రం వంశీ, బొంగోని అభిలాష్ , అఖిల్, గొడిశాల వంశీ, గుర్రం సాయి, మొలంగూరి శ్రీధర్, బొంగోని శివ సాయి, బొంగోని అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా శరీర దృఢత్వం మంచి ఆరోగ్యం..

తల్లాడ(ఖమ్మం), జూన్ 7 (ప్రజా పాలన న్యూస్): జీ.20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమంలో బుధవారం శ్రీనివాసనగర్, పాండురంగాపురం, పినపాక గ్రామాలలో జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్లలో ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ పాల్గొని లబ్ధిదారులతో యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ యోగా చేయుటవలన మనకు కలిగే ప్రయోజనాలను వివరించారు,ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. అనేక అనాఆరోగ్య సమస్యలనుండి విముక్తి యోగ ద్వారా పొందవచ్చునని తెలిపారు .కొన్ని యోగాసనాలను ప్రాక్టీస్ చేయించారు. ఉచిత స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకొని యువతీ, యువకులు,పురుషులు,మహిళలందరు స్వయం శక్తి తో ఎదగాలని అభివృద్ధి లోకి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,రిసోర్స్ పర్సన్స్ వైష్ణవి,సుబ్బలక్ష్మి,రాజమణి, రజియా జాస్మిన్, కవిత, నాగేశ్వరావు, జె యస్ యస్ స్టాఫ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గడల శివ లింగం వల్లే మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్



ఇబ్రహింపట్నం జూన్ తేది 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదం లో మరణించిన గడల శివ లింగం కుటుంబ సభ్యులను వారి పిల్లలను పరామర్శించి వారి కుటుంబానికి 10,000/- ఆర్థిక సహాయం అందించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారీ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్, ముజాకిర్,బర్ల కృష్ణ యాదవ్, ఐ. వి. ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా సుశాంత్ నియామకం



చేవెళ్ల మే 7,(ప్రజాపాలన):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేవెళ్ల యువజన అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా సుశాంత్ నియమితులైయ్యారు. ఈ సందర్భగాసుశాంత్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్న నన్ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు గుర్తించి చేవెళ్ల యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు నియమించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నకు,నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని,యువ నాయకులను కలిసి పార్టీ కోసం చర్చించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,ఈ గుర్తింపు రావడానికి కారణమైన చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి,సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు పెంటారెడ్డి,చేవెళ్ల మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని కలిసిన చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు: నూతన కార్యవర్గాన్ని సత్కరించిన ఎమ్మెల్యే



మేడిపల్లి,జూన్ 7(ప్రజాపాలన ప్రతినిధి) :చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా అధ్యక్షులు అల్లిబిల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను, సంఘ సభ్యులందరినీ శాలువాతో సత్కరించి తేనిటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సహకరిస్తానని ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు సంఘ సభ్యులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి. మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్, ఉపాధ్యక్షులు మాస దామోదర్, కోశాధికారి కొంద్ర కనకరాజు, సంఘం సలహాదారులు కొంద్ర రాములు, పడిగం రామ్ నరసయ్య, దేవుళ్ళ పురుషోత్తం, పోలిశెట్టి కృష్ణ, వజ్జల ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మంచినీళ్ల శ్రీనివాస్, ఉప కోశాధికారి మామిడి పోచయ్య, కార్యవర్గ సభ్యులు అల్లూరి బాబురావు, కూతల రామకృష్ణ, మన్నెపు శ్రీనివాస్, కొండ నరేష్ ,ఏ .సాయికిరణ్, సుదమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అతిషి లండన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి వచ్చే వారంలో లండన్‌లో జరుపనున్న అధికార పర్యటనకు కేంద్రం పొలిటికల్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఢిల్లీ హైకోర్టుకు కేంద్రం బుధవారంనాడు తెలియజేసింది. తన యూకే పర్యటనకు అవసరమైన అనుమతులు ఇచ్చే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ జూన్ 6న హైకోర్టును అతిషి కోరారు. దీనిపై కేంద్రం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేస్తూ, రాష్ట్ర మంత్రి ప్రతిపాదనను తదుపరి అనుమతుల కోసం ఆర్థిక వ్యవహారాల శాఖకు కేంద్రం పంపిందని, అది ప్రోసెస్‌లో ఉందని, తగిన వీసా అనుమతుల కోసం పిటిషనర్ దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) బుధవారంనాడు ఉదయం క్లియరెన్స్ ఉచ్చినట్టు అతిషి తరఫు న్యాయవాది చెప్పారు. కాగా, హైకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వనక్కర లేకుండానే మంగళవారంనాడే అతిషి పర్యటనకు అనుమతి ఇచ్చినట్టు జస్టిస్ చంద్ర ధరి సింగ్‌కు కేంద్రం తరఫు లాయర్ తెలిపారు.

## ఊరూరా చెరువుల పండగను వైభవంగా నిర్వహించాలి: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



మధిర జూన్ 7 ప్రజాపాలన ప్రతినిధి పరిధిలో నేడు ఊరూరా చెరువులు పండుగ ను వైభవ్ నిర్వహించాలని జడ్పీ చైర్మన్ లింగాల కామరాజ్ పేర్కొన్నారు. మధిర ట్యాంక్ బండ్ పెద్ద చెరువు వద్ద చెరువుల పండగ సందర్భంగా సభ ఏర్పాట్లు.ట్యాంక్ బండ్ వద్ద నేడు జరిగే చెరువుల పండగ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు.పెద్ద ఎత్తున బతుకమ్మలు తో సాంస్కృత కార్యక్రమాలతో చెరువుల పండగ నిర్వాహన.ఈ చెరువుల పండగ కార్యక్రమానికి హాజరుకానున్న ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు తదితరులు హాజరుకానున్నారు.అనంతరం కట్ట మైసమ్మ వద్ద రైతులకు ,ప్రజలకు భోజనాల ఏర్పాట్లుస్థానిక అధికారులతో నాయకులతో చెరువుల పండగ విజయవంతనికై చర్చించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు. సి ఐ ఓ మురళి బిఆర్ఎస్ నాయకులు మొండితో క జయకర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ కనుమూరి వెంకటేశ్వర వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు కరివేదల సుధాకర్ అధికారులు పాల్గొన్నారు

## మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా భూక్యా బేబి నియామకం



బోనకల్, జూన్ 7 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ భూాక్య బేబీ ను నియమించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మొట్టమొదటిసారిగా మండలంలోని రావినూతల గ్రామ గిరిజన బిడ్డ కు దక్కడం ఎంతో ఆనందంగా ఉన్నదని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బేబీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మదిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించినందుకు గాను, తన నియామకానికి సహకరించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకి, మండల బీఆర్ఎస్ నాయకులకు, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 12వ తేదీన పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో గురునానక్ కళాశాల నుండి బిడిఎల్ రోడ్డు వరకు నిర్వహించే తెలంగాణ రన్ కార్యక్రమంపై పోలీసు అధికారులతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏసీపీలు ఉమామహేశ్వరరావు, పురుషోత్తమ్ రెడ్డి, సిఐలు, ఎస్ఐలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ నూతన కో కన్వీనర్ గా శ్రీనివాస్ ఎన్నిక..



కొణిజర్ల, జూన్ 7 (ప్రజా పాలన న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన పాడి రైతులు తెలంగాణ విజయ డైరీ భవనం లాలాపేట నందు సమావేశం నిర్వహించు కోవడం జరిగింది. పాడి రైతుల సమస్యలు పరిష్కారం పాడిరైతుల సమైక్యం కోసం భవిష్యత్తు కార్యాచరణ కొరకు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్రకో కన్వీనర్ ఇమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు రూపాయల ఇన్సెంటివ్ వారం రోజులలో పాడి రైతుల బ్యాంక్ అకౌంట్ నందు రిలీజ్ చేస్తామని మా పరిధిలో ఉన్నటువంటి పశువుల ఇన్సూరెన్స్ లోన్ తీసుకున్న వారికీ 10000 రూపాయలు సబ్సిడీ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో విజయ డైరీ ముందుకు తీసుకుపోతామని పంపించేస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీని వారు నిలబెట్టుకోకపోతే 20 రోజులలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలోని కార్యాలయాల ముందు పాడి రైతులతో ధర్నా కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఈ నెల 25 తేదీ న ఖమ్మంలో పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ముగింపు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి: మండల కాంగ్రెస్ పార్టీ



మధిర రూరల్ జూన్ 7 ప్రజాపాలన ప్రతినిధి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్,లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకట రమణ గుప్తాలి అధ్యక్షతన పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూ శాసనసభ పక్ష నేత లిమల్లు భట్టి విక్రమార్కలి ప్రజాసమస్యలపై చేపట్టిన పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ఈనెల 25వ తేదీన ఖమ్మం పట్టణంలో ముగియబోతున్న సందర్భంగా ఖమ్మం పట్టణం నందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొంటున్నారు కావున మధిర మండలం,పట్టణం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనదిఈ సమావేశంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర్ రెడ్డిలి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లిబాణావత్ వెంకటరమణ నాయక్‌లి మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్‌లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యలి పట్టణ కాంగ్రెస్ నాయకులు లిమాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, రామారావులి మొదలగువారు పాల్గొన్నారు.

## వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..



తల్లాడ, జూన్ 7 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని రంగంబంజర గ్రామంలో 30 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహాన్ని గ్రామానికి చెందిన దాతలు మట్టా బుచ్చయ్య, వెంకటనాగేశ్వరమ్మ దంపతులు ఏర్పాటుచేశారు. వేద పండితులు, పూజారులు, వేలాది భక్తజనం నడుమ ఉదయం 7:37 నిమిషాలకు అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గ్రామంలో ఆడపడుచులు, భక్తజనం అధికంగా హాజరు కావడంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మట్టా గోపి, శ్రీకాంత్, పోలోజు సుధాకర్ చారి, సంకా కోటేశ్వరావు, తూముల శ్రీనివాసచారి, గుడారు వెంకయ్య, వినోద్, శీలం చిన్న వెంకటరెడ్డి, బానోతు కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎండలు మండుతున్నాయి.. విద్యుత్ కోతలు వెంటాడుతున్నాయి

**అప్రకటిత విద్యుత్ కోతలతో అల్లాడిపోతున్న మండల ప్రజలు**




బోనకల్, జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి: ఎండలు మండిపోతున్నాయి. విద్యుత్ కోతలు వెంటాడుతున్నాయి. ఉదయం 9గంటలు దాటిందంటే సూర్యుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. దీంతో ఇంటి నుంచి బయటకు రావడానికే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇళ్లలో ఫ్యాన్లు, లేదా కూలర్ కింద కూర్చొని కాస్త సేద తీరుదామంటే కరెంట్ ఉండటం లేదు. విద్యుత శాఖ అధికారుల అప్రకటిత కోతలతో మండల ప్రజలు అల్లాడిపోతున్నారు. రోజుకి ఐదు నుండి ఆరుసార్లు విద్యుత్ కోతలు ఉండడంతో ఉక్కపోతతో పిల్లల నుండి పెద్దల వరకు నానా అవస్థలు పడుతున్నారు. వేళాపాళలేని విద్యుత్ కోతలతో ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. ఎండాకాలం ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుంటే రాత్రనక ,పగలనక మండల ప్రజలకు విద్యుత్ కోతలు శాపంగా మారాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు పెడుతుండటంతో ఎండకు కూలి పనులు చేసుకుని వచ్చే వాళ్లు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వేడి, ఉక్కపోత, దోమలతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. తరచూ విద్యుత సరఫరాలో అంతరాయాలు ఏర్ప డుతున్నా వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో క్షేత్రస్థాయి అధికా రులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదైనా సందర్భంలో కరెంటు సమాచారం తెలుసుకునేందుకు విద్యుత శాఖ కార్యాలయాలకు ఫోన్ చేస్తే.. ఫోన్ ఎత్తి సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారన్న వాదనలు ప్రజల నుంచి జోరుగా వినిపిస్తున్నాయి. ఇకనైనా విద్యుత్ కోతల భారీ నుండి ఉక్కపోతతో ఇబ్బంది ఉండకుండా చేయాలని, ఎండాకాలం ప్రజల బాధలు అర్థం చేసుకోని విద్యుత్ సరఫరాను సక్రమంగా అందించాలని విద్యుత్ అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## యూత్ కాంగ్రెస్ పట్నం మున్సిపల్ అధ్యక్షులుగా సాయి తేజ నియామకం



ఇబ్రహింపట్నం జూన్ తేది 7 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులుగా మున్సిపల్ కేంద్రానికి చెందిన మడపుసాయితేజనియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శులు సురభి ద్వివేది, ఖలీద్ అహ్మద్, రమేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు శివ సేనారెడ్డిలు సయుక్తంగా నియామకానికి సంబంధించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్బంగా యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నూతన అధ్యక్షులు మడపు సాయి తేజ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ లో యువత ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీని తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఎండగడతానని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోనూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఈ పదవికి సహకరించిన టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి



ఇబ్రహింపట్నం జూన్ తేది 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ నీలం శ్వేతా బాలు గార్ల అక్క కుమార్తె వివాహానికి ఆధిబట్ల మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ కోరె కలమ్మ జంగయ్య గార్ల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకట్ రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి ఎంపీపీ కృపేష్, మండల పార్టీ అధ్యక్షుడు చిలకల బుగ్గ రాములు, బిఆర్ఎస్ యువనాయకు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంని సద్వినియోగం చేసుకోండి

**మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత**



మధిర జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు నందు బుధవారం"కంటి వెలుగు" కార్యక్రమమును 1వ వార్డ్ కౌన్సిలర్ విజయ్మ ఆధ్వర్యంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మరియు కమిషనర్ రమాదేవి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు రాఘవరావు , కాశీ ,వివిధ హెూదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు,నాయకులు పీహెచ్సీ డాక్టర్ వెంకటేష్ ,హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ ఆధ్వర్యంలో మన ఊరు మన చెరువు




మధిర రూరల్ జూన్ 7 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మన ఊరు మన చెరువు పనులను అధికారులతో కలిసి దశాబ్ది ఉత్సవాలో భాగంగా మన ఊరు మన చెరువు కార్యక్రమంలో భాగంగా ఆత్కూరు గ్రామం లో చెరువు ను శుభ్ర పరచడం జరిగింది.అధికారులు సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ కి మన ఊరు మన చెరువు కార్యక్రమం కి సంబంధించిన పనులు మరియు ఏర్పాట్లు గురించి వివరించారు.చెరువు కట్ట పైన కట్ట మైసమ్మ తల్లి కి పూజలు చేసి బతుకమ్మ లు ఆడి ఆటా పాటా లతో సహా పంతి భోజనాలు ఏర్పాటు చేసి పండుగ వాతావరణం లో జరుపుతామని అధికారులుకు సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు యం పి డి వో సీలార్ సాహెబ్ యం పి వో టి వి యల్ యన్ శాస్త్రి ఎక్స్టెంజ్ య సై చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి వేముల కిరణ్ కుమార్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మన పట్టణం మన చెరువు సాగనీటి దినోత్సవం




మధిర జూన్ 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా సాగునీటి దినోత్సవం. ఈ సందర్భంగా వైరా నదిలో శివాలయం వద్ద పూలు జల్లి సాగునీటి దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక సాగునీటి సమస్య లేకుండా ప్రతి పట్టణ గ్రామాల్లో తాగునీటి సమస్య రైతు నీటి సమస్య లేకుండా సాగునీటి జలాలు తీసుకొచ్చి ప్రజలకు రైతులు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధిలో దూసుకుని వెళ్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి చైర్మన్ మొండితోక లత వైస్ చైర్మన్ విద్యాలత గుర్రం రామారావు సొసైటీ అధ్యక్షులు బి క్కీ ప్రసాద్ వార్డ్ కౌన్సిలర్లు అప్పారావు వంకాయల పాటీ నాగేశ్వరావు కనుమూరు వెంకటేశ్వరరావు పలువురు వార్డ్ కౌన్సిలర్లు చైర్మన్లు బి ఆర్ఎస్ నాయకులు అధికారులు.

## వినాయకుడి గుడిలో అన్నదానం



మధిర జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మెయిన్ రోడ్ లో శ్రీ సిద్ధి వినాయక స్వామి గుడి నందు ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ రోజు అన్నదానం దాతలు పులిగడ్డ నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ దాతలు సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం శుభదినం గా ఆ విఘ్నేశ్వరుడు ఆశీస్సులు అందరు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు, దేవాలయ పూజారి రవి శాస్త్రి, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# “బ్రో” లో ఫీస్ట్ గా ఈ సాంగ్.!





మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ ని అయితే లేటెస్ట్ గా “విరూపాక్ష” తో అందుకున్నాడు. మరి భారీ వసూళ్లతో తన కెరీర్ లో మొదటి 100 కోట్ల గ్రాసర్ గా నిలిచిన ఈ చిత్రం తర్వాత మరో సాలిడ్ ప్రాజెక్ట్ “బ్రో” తో అయితే ఇపుడు రాబోతున్నాడు. మరి ఇందులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రెజెన్స్ కూడా ఉండడంతో ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్ళింది. అలాగే వెర్సటైల్ నటుడు సముద్రఖని ఈ చిత్రాన్ని దర్శకత్వం వహిస్తుండగా ఇప్పటికే వచ్చిన పోస్టర్ లు మోషన్ పోస్టర్ టీజర్ లకి సాలిడ్ ఫీడ్ బ్యాక్ రాగా లేటెస్ట్ గా అయితే థమన్ కంపోజ్ చేసిన ఓ సూపర్ బీట్ కోసం ఇప్పుడు ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తుంది. ఊర్వశి తోనే ప్లాన్ చేసిన ఈ సాంగ్ లో పవన్ మరియు సాయి ధరమ్ తేజ్ లు కూడా మెస్మరైజ్ చేయనున్నారట. మరి తేజ్ అయితే తన డాన్స్ మూమెంట్స్ తో ఈ సాంగ్ లో అదరగొట్టనుండగా పవన్ కూడా తన మార్క్ స్వాగ్ అండ్ డ్రెస్సింగ్ స్టైలింగ్ తో అయితే ఫ్యాన్స్ కి ఫీస్ట్ ఇస్తాడని తెలుస్తుంది. మొత్తానికి అయితే ఓ సూపర్ స్పెషల్ సాంగ్ సినిమాలో ఉంటుందని అర్థం అవుతుంది.

# సంయుక్తా మీనన్ అందుకు సిద్ధమేనా?



మాలీవుడ్ భామల్ని బోల్డ్ పెర్ఫార్మెన్స్ కి కన్విన్స్ చేయడం అంత వీజీకాదు. స్కిన్ షో చేయాలన్నా? క్లీవేజ్ అందాలు ఆవిష్కరించాలన్నా! ఇంటిమేట్ సన్నివేశాల్లో నటించాలన్నా! ససేమీరా అంటారు. ఈ విషయంలో కొత్తగా వచ్చే భామలు అస్సలు అంగీకరించరు. డీసెంట్ పాత్రలపై చూపించే శ్రద్ధ బోల్డ్ పాత్రలపై చూపించరు. కేవలం నటనతో మెప్పిస్తామనే కమిట్ మెంట్ తోనే ఉంటారు. అయితే కొన్నాళ్లకి అన్ని పక్కకు పోతాయనుకోండి. అవకాశాలు తగ్గేసరికి ఎలాంటి పాత్రలకైనా సై అంటారు. కీర్తి సురేష్.. అనుపమ పరమేశ్వరన్ లాంటి భామలు అలా ఒకే అన్న తర్వాత బిజీ నాయికలుగా మారారు. నో చెప్పిన వారంతా మళ్లీ తిరిగి మాలీవుడ్ కి వెళ్లిపోయారు. అక్కడ తమకు నచ్చిన పాత్రలు చేసుకుంటూ కెరీర్ ని ముందుకు నడిపిస్తున్నారు. మరి హాట్ సంచలనం సంయుక్తా మీనన్ వీళ్లలో ఏ క్యాటగిరీకి చెందింది? అన్నది ఇంకా క్లారిటీ లేదు. అమ్మడికి ఇప్పటివరకూ అలాంటి సన్నివేశం ఎదురవ్వలేదు. 'భీమ్లా నాయక్' తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అందులో డీసెంట్ పాత్రలోనే నటించింది. ఆ తర్వాత 'బింబిసార'..'సార్' లాంటి చిత్రాల్లోనూ అంతే డీసెంట్ గా కనిపించింది. వాటిలో సన్నివేశాలు డిమాండ్ చేయలేదు కాబట్టి సంయుక్త రొమాంటిక్ గా కనిపించాల్సిన అవసరం రాలేదు. ఇటీవలే రిలీజ్ అయిన 'విరూపాక్ష'లోనూ అదే తరహా పాత్ర పోషించింది. అవన్నీ మంచి విజయాలు సాధించాయి. దీంతో బోల్డ్ గా నటించాలి! అన్న ప్రపోజల్ అమ్మడి ముందుకు వెళ్లినట్లు లేదు. సక్సెస్ ల్లో ఉన్నంత కాలం అలాంటి అవకాశాలిస్తామన్నా నో చెప్పిన భామల్నే ఇప్పటివరకూ చూసాం. మరి సంయుక్త ముందుకు అలాంటి ప్రపోజల్ వెళ్తే ఎలా స్పందిస్తుంది! అన్నది ఆసక్తికరం. సంయుక్త వ్యక్తిగతంగా మంచి మాటకారి. ఆ రకంగానూ టాలీవుడ్ లో పాపులర్ అయింది. ఫ్యాన్ ఫాలోయింగ్ ని బిల్డ్ చేసుకుంటుంది. ఈ తరహా స్ట్రాటజీ కొంత వరకూ బోల్డ్ ప్రపోజల్స్ దరి చేరనివ్వకుండా ఆపుతాయి. ఇప్పటికే ఆస్ట్రాటజీ అప్లై చేసింది కాబట్టి అప్పుడే అలాంటి ప్రపోజల్స్ అమ్మడి ముందుకెళ్లే అవకాశం లేదు.

# చైతు “కస్టడీ” ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్.!





అక్కినేని వారి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అఖిల్ అక్కినేని హీరోగా యంగ్ హీరోయిన్ కృతి శెట్టి హీరోయిన్ గా కోలీవుడ్ దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ బై లాంగువల్ థ్రిల్లర్ చిత్రం “కస్టడీ” కోసం తెలిసిందే. ఇక ఈ చిత్రం అయితే అనుకున్న రేంజ్ విజయాన్ని అందుకోలేదు. ఇక దీనితో నెక్స్ట్ ఈ సినిమా ఓటిటి రిలీజ్ కోసం వెయిట్ చేసారు. మరి ఫైనల్ గా అయితే ఈ సినిమా ఓటిటి రిలీజ్ పై క్లారిటీ వచ్చేసింది. మరి ఈ సినిమా స్ట్రీమింగ్ రైట్స్ సొంతం చేసుకున్న అమెజాన్ ప్రైమ్ వీడియో వారు అయితే అనౌన్సమెంట్ ఇచ్చేసారు. మరి ఈ చిత్రం అయితే ఒరిజినల్ తెలుగు, తమిళ్ సహా మళయాళ మరియు కన్నడ భాషల్లో అయితే ఈ జూన్ 9 నుంచి ఓటిటి లో స్ట్రీమింగ్ కి రానున్నట్టుగా ఇప్పుడు అనౌన్స్ చేసారు. సో అప్పుడు మిస్ అయ్యినవారు ఐతే ఈ జూన్ 9 నుంచి చూసి ఎంజాయ్ చేయవచ్చు.

# నిర్మాతల పని చాలా కష్టం.. అందుకే యాక్టర్ అయ్యాను: రానా



హీరో రానా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ... తనకంటూ ఓ ప్రత్యేక ఇమేజ్ అయితే క్రియేట్ చేసుకున్నారు. టాలీవుడ్ బడా నిర్మాతల్లో ఒకరైన సురేశ్ బాబు కుమారుడు అయిన రానా... ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అందరిలా మాస్ కమర్షియల్ మూవీస్ కాకుండా... విభిన్నమైన స్టోరీస్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే రానాకు జక్కన్న తీసిన బహుబలితో దేశ వ్యాప్త క్రేజ్ అయితే వచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. తన జీవితంలో ఎదుర్కొన్న అతి పెద్ద సవాలు గురించి చెప్పుకొచ్చాడు. తాను నటుడిని కాక ముందు పెద్ద సవాలును ఎదుర్కొన్నట్లు చెప్పిన రానా... నిర్మాతగా మారాలా.. లేదంటే నటుడిని అవ్వాలా.. అని చాలా ఆలోచించారట. 2005 లో మొదటిసారి నిర్మాతగా మారి బొమ్మలాట అనే సినిమాను తీసినట్లు వివరించారు. దానికి రెండు జాతీయ అవార్డులు వచ్చాయి. కానీ ఆ సినిమా ప్రేక్షకాదరణ పొందలేదని తెలిపారు. చిన్న సినిమాలు విడుదలవ్వాలంటే ఎంత కష్టపడాలో అప్పుడే అర్థం చేసుకున్నానని చెప్పుకొచ్చాడు. తనకు నచ్చిన కొన్ని కథలను తెరకెక్కించాలని ఎంతోమంది దర్శకులను టెక్నీషియన్స్ను కలిశానని వివరించాడు. కొత్త కథలను తీసుకురావాలంటే సినీ పరిశ్రమలో ఎంతో కష్టమని అర్థం చేసుకున్నాను. అందుకే యాక్టర్ని అయ్యానని చెప్పాడు. ఇక 'ప్రేక్షకులు ఎప్పటికప్పుడు కొత్త దనాన్ని కోరుకుంటున్నారన్న రానా... దానికి తగినట్లు సినిమాల్లో మార్పులు రావాలని సూచించాడు. హృతిక్ రోషన్ షారుక్ ఖాన్ వంటి నటులు స్టార్ హీరోలుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అందుకే ప్రేక్షకులు కొత్తగా వచ్చేవారిలో మరో హృతిక్ రోషన్ ను లేదంటే మరో షారుక్ ఖాన్ ను చూడాలని అనుకోవడం లేదని చెప్పుకొచ్చాడు. ఎప్పుడు మీలో ఓ ప్రత్యేకత ఉండాలని వారు అనుకుంటారని సూచించారు. ఇక సినీ ఇండస్ట్రీలో బాహుబలి ఓ అద్భుతమని చెప్పాలన్న రానా... దాని తర్వాత సినిమాని చూసే విధానం మారిందని వివరించాడు. రానా వ్యాఖ్యలకు నెటిజన్లు అయితే సపోర్ట్ చేస్తున్నారు.

# అయ్యో అనుపమ వేదాంతం మాట్లాడుతుందే!



తెలుగు తెర మీద మెరిసిన మలయాళీ బ్యూటీలలో అనుపమ పరమేశ్వరన్ కూడా ఒకరు. మలయాళంలో తెరకెక్కిన ప్రేమమ్ అనే సినిమా ద్వారా ఆమె హీరోయిన్ గా పరిచయమైంది. ఆ ఒక్క సినిమా అనుపమ పరమేశ్వరన్ కు సూపర్ క్రేజ్ తెచ్చి పెట్టింది. ఆ తర్వాత కోడి అనే సినిమాతో తమిళ సినీ పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చి అక్కడ కూడా చాలా సినిమాల్లో నటించింది. ఇక తెలుగులోను ప్రేమమ్ సినిమాలో నటించి ఒక్కసారిగా అందరి దృష్టిని తన వైపు తిప్పేసుకుంది. కాటుక కళ్ళు.. లంగా వోణీలో కనిపిస్తూ అందరినీ మైమరిపించింది. ప్రస్తుతానికి ఆమె తమిళంలో జయం రవి హీరోగా నటిస్తున్న సైరన్ అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాకి సంబంధించి ఒక ప్రెస్ మీట్ లో పాల్గొని పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటూ వచ్చింది. ఈ క్రమంలోనే తన మనసుకు కష్టమైన విషయాలు బాధించే విషయాలను సాధ్యమైనంత త్వరగా మరిచిపోవడానికి ప్రయత్నిస్తానని ఆమె చెబుతోంది. తాను చాలా పాజిటివ్ గా ఉండే వ్యక్తినని చెబుతూనే తనకు ఏదైనా నచ్చకపోతే మొహం మీదే నిర్మొహమాటంగా చెప్పేస్తానని ఆ తర్వాత దాని గురించి మరిచిపోతానని ఆమె చెప్పుకోస్తోంది. ఇక జీవితం అనేది చాలా చిన్నదని చెప్పుకొచ్చిన అనుపమ పరమేశ్వరన్ ఈ లోకంలో ఎంత కాలం ఉంటామో తెలియదు వెళ్లే సమయం ఎప్పుడు వస్తుందో కూడా తెలియదు అంటూ వేదాంతం మాట్లాడుకొచ్చింది. జీవితంలో ఎదురైన ఆటంకాలు సమస్యలు మనసులో ఉంచుకుని మనలో శక్తిని వృధా చేసుకోరాదని ఆమె అభిప్రాయపడింది. ఎలా అయితే సీసీ కెమెరాలలో ఉన్న విజువల్స్ అన్ని నెల తర్వాత డిలీట్ అయిపోతాయో మన మనసును కూడా అలాగే ఉంచుకోవాలంటూ ఆమె ఒక ఆసక్తికరమైన సలహా ఇచ్చింది. ఇక తెలుగులో ఆమె చివరిగా కార్తికేయ 2 అనే సినిమాతో హిట్టు అందుకుంది. ఆ తర్వాత బటర్ ఫ్లై అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా ఆమె కెరీర్ కి పెద్దగా కలిసి వచ్చేలా అయితే కనిపించలేదు. ఇక మరిన్ని సినిమా అవకాశాలు దక్కించుకునే ప్రయత్నాల్లో బిజీబిజీగా గడుపుతుంది అనుపమ.

# “ఎన్టీఆర్ 31” పై ఇంట్రెస్టింగ్ బజ్.!



ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ యంగ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా “దేవర” కోసం తెలిసిందే. మరి ఈ చిత్రం అయితే ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఈ సినిమా తర్వాత తారక్ నుంచి సెన్సేషనల్ లైనప్ కూడా ఉంది. ఇక ఎన్టీఆర్ కెరీర్ లో 30వ సినిమాని ఇప్పుడు కొరటాలతో చేస్తుండగా నెక్స్ట్ 31వ సినిమా అయితే పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తో అనౌన్స్ కూడా చేశారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాలో హీరోయిన్ ఎవరు అనే దానిపై ఇంట్రెస్టింగ్ బజ్ అయితే ఇప్పుడు సినీ వర్గాలు నుంచి వినిపిస్తుంది. అయితే ఈ చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ టు హాలీవుడ్ టర్న్ హీరోయిన్ ప్రియాంకా చోప్రా జోనస్ నటించనుంది అని అంటూ కొన్ని రూమర్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉందో కాలమే నిర్ణయించాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989